నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

పటేల్‌నగర్‌లో... విద్యుత్ లోవోల్టేజీ

- త్రీ ఫేజ్ ఉష్ కాకి- సింగిల్ ఫేజ్ యే దిక్కు
- అవస్థలు పడుతున్న కాలనీవాసులు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని పటేల్‌నగర్‌లో విద్యుత్‌లో వోల్టేజి వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీలో సుమారు 150 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కాలనీకి సంబంధించి 100 కేవిఏ ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను 160 కేవిఏ ట్రాన్స్ ఫార్మర్ గా మార్చిన ఫలితం లేకుండా పోతుంది. లో వోల్టేజి సమస్యతో ఫ్యాన్లు తిరిగిన కూలర్లు, ఏసీలు మాత్రం ఆగి ఆగి నడుస్తున్నాయి. లేవోల్టేజీ సమస్యతో వాషింగ్ మిషన్లు సైతం కాలిపోయిన పరిస్థితి ఉంది. కరెంటు స్తంభాల మధ్య అల్యూమినియం వైరుకు బదులుగా బంజర్ కేబుల్ వైర్లతో నెట్టుకోస్తున్నారు. ఈ కాలనీలో ఎక్కడ చూసినా కరెంటు స్తంభాల మధ్య బంజర్ కేబుల్ వైర్లే కనబడుతున్నాయి. ట్రాన్స్ ఫార్మర్ మొదలు త్రీ ఫేజ్ గా ఉన్న కరెంటు బంజర్ కేబుల్ వైర్లతో చివరి ప్రాంతానికి వెళ్తున్న కొద్ది సింగల్ ఫేజ్ గా మారింది. త్రీ ఫేస్ కరెంటుకు అవకాశం ఉన్న కేవలం సింగిల్ ఫేస్ తీసుకోవడం వల్ల అధికలోడు పడి లో ఓల్టేజీ సమస్య వేధిస్తుంది. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో వచ్చే గాలి దుమారాలకు బంజర్ కేబుల్ వైర్లు తెగి కిందపడిన పరిస్థితి ఉంది. అదే సమయంలో కాలనీవాసులు ఎవరైనా బయట ఉంటే ప్రాణాపాయం కలిగే అవకాశం ఉంది. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కూడా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు.



లోవోల్టేజీ సమస్యను పరిష్కరించండి : నామ నవీన్ కుమార్, పటేల్ నగర్

పటేల్ నగర్ లో ఉన్న లోవోల్టేజీ సమస్య పట్టణంలో ఎక్కడ ఉండదు. లో వోల్టేజి తో వాటర్ ట్యాంకులు సైతం త్వరగా నిండే పరిస్థితి లేదు. ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోతున్నాయి. ఎప్పుడో వేసినా బంజర్ కేబుల్ వైర్ల వల్ల సింగిల్ ఫేజ్ కరెంటుతో లో వోల్టేజీ విపరీతంగా ఉంది. స్తంభాల మధ్య బంజర్ కేబుల్ వైర్లకు బదులు అల్యూమినియం వైర్లను అమర్చినట్లయితే త్రీ ఫేజ్ కరెంటు తో ఇబ్బందులు ఉండవు.

శాంక్షన్ ఆర్డర్ రాగానే పనులు ప్రారంభిస్తాం: పి. సాయి గణేష్, విద్యుత్ ఏఈ

పటేల్ నగర్ లో బంజర్ కేబుల్ వైరు వల్ల లో వోల్టేజీ సమస్య ఉంది. కరెంటు స్తంభాల మధ్య ఉన్న బంజర్ కేబుల్ వైర్ ను తొలగించి అల్యూమినియం వైర్ ను అమర్చేందుకు ఎస్టిమేషన్ వేసి పంపించాం. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తాం. అల్యూమినియం వైర్ ను అమర్చినట్లయితే విద్యుత్తు లో వోల్టేజి సమస్య ఉండదు.

చేనేత సహకార సంఘం కాంప్లెక్స్ సీజ్

నవతెలంగాణ -దేవరకొండ



దేవరకొండ పట్టణం ప్రధాన రహదారిపై నెలకొన్న చేనేత సహకార సంఘం కాంప్లెక్స్ ను సోమవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. చేనేత సహకార సంఘం భవనం ఆస్తిపన్ను రూ.2,54,208 లు చెల్లించనందున మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించలేదన్నారు.

బర్డ్ ఫ్లూ పంజా..



- గుండ్రాంపల్లి , దోతిగూడెం కోళ్లఫారంలో నిర్ధారణ
- పరీక్షించి కొనుగోలు చేయాలి :డీఎంహెచ్ఓ

తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో భయభ్రాంతులకు గురి చేసిన బర్డ్ ఫ్లూ వైరస్ ఇప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పంజా విసురుతోంది. రెండు మాసాలుగా అంతంత మాత్రాన వ్యాపారం సాగుతున్న తరుణంలో ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవగాహన పెరిగి చికెన్ కొనుగోలు వ్యాపారం జరుగుతున్న తరుణంలో మరోసారి బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపార వర్గాల్లో భయాందోళనకు గురిచేస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ,యాదాద్రి భువనగిరి జిల్లాభూదాన్ పోచంపల్లి, మండలం దోతిగూడెం గ్రామంలోని శ్రీనివాసపౌల్ట్రీఫాంలోని కోళ్లకు బర్డ్ ఫ్లూ వచ్చినట్టు నిర్ధారణ అయ్యింది.

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఇటీవల క్రితం కోళ్ల ఫామ్ లోని కోళ్ల శాంపిల్స్ ను హైదరాబాద్ కు పంపించగా అక్కడ బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా వచ్చిందని నల్లగొండ జెడి రమేష్ తెలిపారు. కోళ్ల ఫామ్‌లో వెటర్నరీ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఫామ్ లోని సుమారు రెండు లక్షల కోళ్లను చంపి నాలుగు ఆడుగుల లోతు గుంత తీసి జేసీబీ సహాయంతో అందులో కోళ్లను పూడ్చేశారు. రెండు రోజుల క్రితం.యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి, మండలం దోతిగూడెం గ్రామంలోని శ్రీనివాన కోళ్ల ఫామ్‌లోని కోళ్లకు బర్డ్ ఫ్లూ వచ్చినట్టు నిర్ధారణ అయ్యింది. జిల్లావైద్యాధికారి జానయ్య నిర్ధారించారు. 52వేల కోళ్లను, 17వేల గుడ్లను, 85 టన్నుల దాణాను భూమిలో పాతిపెట్టారు.

బర్డ్ ఫ్లూ వైరస్ ఎలా వస్తుంది..

బర్డ్ ఫ్లూ ను, ఏవియన్ ఇన్ఫ్లుఎంజా అని కూడా పిలుస్తారు, ఇది పక్షులకు సంబంధించిన అంటు వ్యాధి , బర్డ్ ఫ్లూ వైరస్ యొక్క అనేక విభిన్న జాతుల వల్ల వస్తుంది. ఇది అడవి , పెంపుడు పక్షుల మధ్య వ్యాపిస్తుంది , చాలా అరుదుగా పక్షుల నుండి మానవులకు వ్యాపిస్తుంది

బర్డ్ ఫ్లూ వైరస్ లక్షణాలు ఇవి..

జంతువుల నుండి మనుషులకి సంక్రమించినప్పుడు మనుషుల్లో గొంతు నొప్పి, శ్వాసకోశ వ్యాధులు, కళ్ళు ఎర్రబారడం లక్షణాలు బయటికి కనబడతాయని డాక్టర్లు చెప్తున్నారు.

బర్డ్ ఫ్లూ వైరస్ ప్రభావం ఇలా..

బర్డ్ ఫ్లూ వైరస్ జంతువుల నుండి మనుషులకి సంక్రమించినప్పుడు సకాలంలో చికిత్స లేకుండా, హెచ్ 5 ఎన్ 1. వైరస్ మరింత తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుంది, అవి: శ్వాస ఆడకపోవడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది (ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ సంకేతం) న్యుమోనియా (ఏవియన్ ఇన్ఫ్లుఎంజా యొక్క సాధారణ సమస్య) తీవ్రమైన శ్వాసకోశ బాధ సిండ్రోమ్ , దీనికి వెంటిలేషన్ మద్దతు అవసరం కావచ్చు. వైద్యులు పేర్కొంటున్నారు

పరీక్షించి కొనుగోలు చేయాలి
డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

బర్డ్ ఫ్లూ వైరస్ జంతువుల నుండి మనుషులకి సంక్రమించకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ అలర్ట్‌గా ఉండాలి. తాజాగా ఉన్న షాపుల్లో మాత్రమే పరీక్షించి కొనుగోలు చేయాలని నల్లగొండ జిల్లా వైద్య విద్యాధికారి పుట్ల శ్రీనివాస్ నవ తెలంగాణతో పేర్కొన్నారు . అక్కడక్కడ వస్తున్న పుకార్లను నమ్మకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకొని తాజా ఆహారాన్ని మాత్రమే స్వీకరించాలన్నారు. పోల్ట్రిఫాం కోళ్లల్లో ఉన్న బర్డ్ ఫ్లూ వైరస్ ను కట్టడి చేసేందుకు 70 సెంటీగ్రేడ్ వేడి మీద ఉడికించాలని తద్వారా వైరస్ మనిషి మీద ఎలాంటి ప్రభావం చూపదని పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ వైరస్ వచ్చిన ప్రదేశాల్లో మూడు కిలోమీటర్ల పరిధిలో ఒక జోన్ ,6 కిలోమీటర్ల పరిధిలో రెండవ జోన్ ,10 కిలోమీటర్ల పరిధిలో మూడోజోన్ గా పరిగణించి ఆ ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ బర్డ్ ఫ్లూ నియంత్రణ చేస్తాం.

ఇప్పుడిప్పుడే కోలు కుట్టున్నం..
ఎండి .సాజిద్ చికెన్ వ్యాపారి, నార్కట్ పల్లి



బర్డ్ ఫ్లూ వైరస్ భయాందోళన నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే అవగాహన పెంచుకొని చికెన్ కొనుగోలు చేస్తున్నారు ఇప్పుడిప్పుడే వ్యాపారాన్ని సరిచేసుకుంటూ కోలు కుంటున్నాం. బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపిందని మళ్లీ ఇప్పుడు ఈ కలకలం ఏం సృష్టిస్తుందో భయం వేస్తుంది.

పోడు భూముల రైతులకు రుణాలివ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో పోడు భూములు సాగు చేసుకొంటున్న రైతులందరికీ బ్యాంకు రుణాలు మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలో భాగంగా రైతు భరోసా,రుణమాఫీ,రైతు బీమాతో పాటు ఇతర పథకాలు అర్హులైన పేదలకు క్షేత్ర స్థాయిలో అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)) జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్,మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య కమిటీ సభ్యులు శంకర్, దేవయ్య సత్యనారాయణ చారి,మోతిలాల్, సాయిలు ,నగేష్ రామస్వామి, వెంకటేశ్వర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీకి సన్మానం చేసిన సబ్ కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎంఎల్ఏ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన శంకర్ నాయక్ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటిల్‌ను సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు స్వాగతం పలికి పూల బొకే,సంత్ సేవలాల్ చిత్ర పటం, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాసశర్మ, తహశీల్దార్లు హరిబాబు,జవహర్ లాల్, పుష్పాలత,సురేష్, ఎంపిడిఓ శేషాగిరి శర్మ, వ్యవసాయ అధికారి సైదానాయక్, ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయణ, ఎంఇఓలు బాలాజీ నాయక్, బాలు నాయక్, కాంగ్రెస్ కిషన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, జమాల్ తదితరులు సన్మానించారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ- దేవరకొండ



పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం ఆర్డిఓ రమణారెడ్డి పరిశీలించారు. దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరీక్ష కేంద్రాలను పరిశీలించి విద్యార్థులకు కావలసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్తు సౌకర్యం కల్పించాలన్నారు. ఆయన వెంట తాసిల్దార్ సంతోష్ కిరణ్. సీఐ నరసింహులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పూజర్ల శంభయ్య

నవ తెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గరిగంటి ఓంకార్ తెలిపారు. నూతన అధ్యక్షుడిగా పూజర్ల శంభయ్య, ఉపాధ్యక్షులుగా పులి పాపయ్య, ప్రధాన కార్యదర్శిగా దొడ సోమయ్య, సహాయ కార్యదర్శిగా పగడాల మీరా మనోహర్, కోశాధికారిగా సిహెచ్ నాగరాజు, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా పి. మురళీకృష్ణ, లైబ్రరీ కార్యదర్శిగా వి. వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ %ಡ% అడ్వైజర్ కమిటీ సభ్యులుగా కే. సంతోష్, వి. వెంకన్న, బి. ఉదయ్ కుమార్, ఎం. రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పూజర్ల శంభయ్య మాట్లాడుతూ తనను మూడవసారి ఎన్నుకున్నందుకు న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో నకిరేకల్ పట్టణంలో సీనియర్ సివిల్ కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్,వైద్యులు దీపక్,షాలిని,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

- రాష్ట రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంక.ట్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైతులు ఎల్లప్పుడూ వరినే వేయకుండా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంక.ట్ రెడ్డి అన్నారు.వరిలో సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని చెప్పారు.ఈ ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నదని, హుజూర్‌నగర్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం సన్నధాన్యాన్ని అధిక మొత్తంలో పండించాలని ఆయన రైతులకు సూచించారు. సోమవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం తిప్పర్తి పిఎసిఎస్ ద్వారా సుమారు 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం సన్న ధాన్యం పండించిన రైతులకు 2320 రూపాయల మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని చెప్పారు . జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్, ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డీసీసీబీ డైరెక్టర్ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పోరాటాలపై నిర్బంధాన్ని ఆపాలి

- ప్రజాపాలనంటే ఉద్యమాలపై నిర్బంధమేనా
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ -క్లాక్ టవర్

తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాల పై నిబ్బందాన్ని ఆపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా తమకు ఇచ్చిన హామీల అమలు కోసం శాంతియుతంగా చలో హైదరాబాద్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘాల పైన సీఐటీయూ నాయకత్వం పైన నిర్బంధాన్ని ప్రయోగించడం ఏ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యమో రేవంత్ రెడ్డి సర్కార్ చెప్పాలనిప్రశ్నించారు. ఎన్నికల ముందర తమ ఓట్ల కోసం కాంగ్రెస్ అధికారంలోకొస్తే కనీస వేతనాలు ఇస్తామని పర్మినెంట్ చేస్తామని సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ 15 నెలల కాలంలో ఏ ఒక్కటీ అమలు చేయకుండా టీఆర్ఎస్ కంటే ఎక్కువగా నిర్బంధాన్ని ప్రయోగించి ఉద్యమాలను ఆపాలనుకుంటే రాష్ట్ర కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఆశా వర్కర్స్, అసంఘటితరంగా కార్మికుల, మధ్యాహ్న భోజనం, చలో హైదరాబాద్ సందర్భంగా మహిళలని చూడకుండా అర్ధరాత్రి అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించడం, హైదరాబాద్ కు వెళ్లిన వారి పట్ల కర్కశంగా వ్యవహరించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అని అన్నారు. కెసిఆర్ ఇందిరాపార్కును మూసివేస్తే రేవంత్ రెడ్డి ఇందిరాపార్క్ రానివ్వ కుండా కార్మికుల గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన ఉద్యమాల పట్ల ప్రభుత్వం వివరిస్తున్న నిర్బంధ పద్ధతులను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.

మర్రిగూడ : హైదరాబాదులోని కోటి ఆరోగ్యశాఖ కమిషన్ కార్యాలయం ముందు సోమవారం జరిగే ధర్నాకు వెళుతున్న మండలంలోని ఆశా కార్యకర్తలను, సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల కారణంగా హైదరాబాదులో ఆశా కార్యకర్తల సమస్యలపై చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు.అక్రమ అరెస్టుల వల్ల ప్రభుత్వానికే నష్టమని హెచ్చరించారు.అరెస్టు అయిన వారిలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మట్టం భాగ్యమ్మ,జంపాల వసంత,పల్లె కౌసల్య,పొనుగోటి సునీత,లప్పంగి తబిత,కేశగొని మంజుల,తదితరులు ఉన్నారు.

వేములపల్లి : చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ తరలుతున్న ఆశ వర్కర్లను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు వెళుతున్నాడంతో మండలం చెందిన ఆశ వర్కర్లను అరెస్టు చేశారు. శాంతియుతంగా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారిని నిర్బంధించడం సరైనది కాదని ఆశా వర్కర్లు తెలియజేశారు.

నార్కట్ పల్లి : సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద అంగన్వాడి వర్కర్స్,మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న మాట్లాడుతూ కార్మికుల ఆంక్షలు కాలరాయడం వాళ్ల డిమాండ్లను పరిష్కరించకుండా ఆంక్షలు వేయడం ఈ ప్రభుత్వానికి సరైనది కాదని అన్నారు ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఈ ఉద్యమాన్ని ప్రభుత్వం అణచివేస్తే అణచివేయాలని చూస్తే కార్మికులంతా ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి కంకణ బద్ధులై ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

దామరచర్ల :సమస్యల పరిష్కారం ఆశా వర్కర్స్ చేపడుతున్న చలో హైదరాబాద్ నేపద్యంలో దామచర్ల మండలం వాడపల్లి పోలీసులు సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్ , ఆశా వర్కర్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి తోపాటు పలువురు ఆశా వర్కర్స్ ను సోమవారం అరెస్టు చేశారుప. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్ మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం అంటున్నటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లు తమ సమస్యలను తెలియజేయుటకు చలో హైదరాబాద్ కు వెళ్లకుండా నాయకుల్ని అరెస్టు చేయటం ప్రభుత్వానికి తగదని చెప్పారు. ఆనాడు చెప్పినట్టుగానే ఆశాలకు ఫిక్స్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు డి మహేశ్వరి ,మండల కార్యదర్శి బైరం దయానంద్ ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

6 గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆ పార్టీ పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో నల్గొండ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రజలకు 6 గ్యారంటీ ల పేరుతో పథకాలు వాగ్దానాలు చేసి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం గ్రామీణ ప్రాంతాల్లో అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదన్నారు. భూమిలేని పేదలు పట్టణాల్లో ఉంటే పేదలు కారా అని ప్రశ్నించారు. పట్టణ పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తూ సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో భూములు లేక ఉపాధి కరువై పట్టణ ప్రాంతాలకు వలసలు వచ్చి అడ్డా కూలీలుగా జీవనోపాధి పొందుతున్న పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని వర్తింపజేసి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోరుబాట కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలో సీపీఐ(ఎం) పలు బృందాలుగా వార్డుల లో సర్వే చేసిన సందర్భంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలని ,ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ సూపరెంటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య, అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ , దండెంపల్లి సరోజ, మైల యాదయ్య, కోట్ల అశోక్‌రెడ్డి, గాదె నరసింహ ,భూతం అరుణ, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, ఆకిటి లింగమ్మ, పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యులు మిరియాల శ్రీవాణి ,సునీత, ఎల్లమ్మ నాగరాజు శ్రీను కుమార్ నరసమ్మ లక్ష్మమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మున్సిపాలిటి పరిధిలో దీర్ఘ



కాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటేపాక వెంకటేశ్వర్లు మాట్లాడారు. నకిరేకల్ సెంటర్ లో రింగురోడ్డు ఏర్పాటు చేయాలని, డివైడర్ మధ్యలో మొక్కలు నాటాలని, అర్హులైన అందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందజేయాలని కోరారు. పన్నాల గూడెంలో నారాయణ పాఠశాల వెనక ఉన్న వరద కాలువకు డ్రైనేజీ, సిసి కాలువ ఏర్పాటు చేయాలన్నారు. చీమల గడ్డ దళితుల శ్మశాన వాటికకు ప్రహరీ గోడను, బోరు, మోటార్ ను స్నానాల గదులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ నాయకులు సాకుంట్ల నరసింహ, చెన్న బోయిన నాగమణి, వంటే పాక కృష్ణ, గురుజ స్వరూప, పన్నాల శశికళ, ఏర్పుల తాజేశ్వర్, గునుగుంట్ల బుచ్చిరాములు, గండమళ్ళ బాలస్వామి, తాడువాయి రాములు, వంటే పాక జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : ప్రజా సమస్యలు పరిష్కారించడంలో పాలక పక్షాలు పూర్తిగా విఫలం అయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు విమర్శించారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా



కార్యక్రమంలో వారుమాట్లాడారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలేదని అన్నారు.రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు భరోసా తోపాటు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పార్టీ సీనియర్ నాయకులు పామును గుళ్ళ అచ్చాలు ,మండల నాయకులు కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను,బొబ్బిలి సుధాకర్ రెడ్డి., ఐతరాజు నర్సింహా,పంది నరేష్,లడే రాములు, పంది నరేష్,నాతి వెంకట్రామయ్య, అరూరి శంభయ్య, మామిడి రాములు,దేశబోయిన సరస్వతి, నర్సింహా ,కోనేటి రాములు, సుర్కంటి మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి,అరూరి శంభయ్య,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

హాలియా : హాలియాలో అర్హులైన పేదలకు ఇండ్లు , స్థలాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకు ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో జాప్యం చేస్తున్నారని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 48



సర్వే నంబర్ లో ఉంటున్న పేదలకు తక్షణమే ఎండ పట్టు మంజూరు చేసి రోడ్లు డ్రైనేజీ కరెంటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రేబెల్లి వెంకటేశ్వర్లు నాయకులు శ్రీను,అంజి, ఈ దయ,లింగయ్య వెంకటమ్మ రజిత తదితరులున్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

చక్రయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో కిరాతకంగా హత్యకు గురైన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు మెంచు చక్రయ్య గౌడ్ కుటుంబాన్ని సోమవారం పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను, పరామర్శించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి మనోధైర్యం ఇచ్చి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మెంచు జయమ్మ గుణగంటి వెంకన్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు ధరిపల్లి వీరన్న, కళ్లెం కృష్ణారెడ్డి గుగులోతు కృష్ణనాయక్, జిల్లా నాయకులు, సేవాదళ్ మండల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మండల నాయకులు జటంగి గణేష్ యాదవ్, అనంతుల శ్రీను, మేడిపల్లి అశోక్, బద్దం ప్రశాంత్, ఉపేందర్ రెడ్డి మైనార్టీ నాయకులు ఫజ్జుల్లా పాల్వాయి పరశురాములు, మట్టపల్లి లింగేష్, పాల్వాయికార్తీక్, బత్తిని మురళి గ్రామకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పెన్‌పహాడ్ మండల, దోసపాడులో మూసీ నది నుంచి ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు ఎస్సై కస్తాల గోపికృష్ణ మూసీ నదికి వెళ్లేదారిలో మార్గమధ్యలో జెసిపితో పెద్ద కందకం తవ్వించారు. ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా చేయకుండా ముందస్తుగానివారణ చర్యలు చేపట్టినారు. దోసపాడు, నాగులపాడు గ్రామాల నుంచి, ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లతో తోలకొండ కట్టడి చేసినారు మూసీ నది లో అనుమతి లేని ఎలాంటి వాహనాలతో కానీ, ట్రాక్టర్ తో అక్రమ ఇసుక రవాణా రాత్రి సమయంలో ఎవరైనా చేసినచో అట్టి వారిపై కఠినంగాచట్టా రీత్యా చర్య తీసుకోవలసి వస్తుందని పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ తెలిపారు.

ఆర్ అండ్ బీ రోడ్డుకు మోక్షం

- ప్రజలకు తీరిన కష్టాలు
- మండల కేంద్రంలో ముమ్మరంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

నవతెలంగాణ-మునగాల

ఎట్టకేలకు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ రోడ్డుకు మోక్షం లభించింది. ముమ్మరంగా గత 15 రోజులుగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఏండ్ల తరబడి అధ్వాన్నంగా వున్న రోడ్డుతో గ్రామ మండల ప్రజలు ఇప్పటి వరకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్అండ్‌బి రోడ్డు కావటంతో ఈ రోడ్డు గురించి గ్రామ పంచాయతీ పాలక వర్గం ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులు తమ పరధిలోకి రావని సర్పంచ్‌లు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. ఇదే రోడ్డు వెంట వున్న మేజర్ డ్రైనేజీ కాల్వ పూడి పోయినా తమకేమిలే అన్నట్లు సర్పంచ్‌లు వ్యవరించారు. గ్రామానికి వివిధ దశల్లో పలువురు సర్పంచ్‌లు ఎన్నికైయ్యారు. అయినా రోడ్డు బాధలు డ్రైనే జీ సమస్యలను పరిష్కరించటం లో ఎవరు కూడా శ్రద్ద చూపించలే దు.వర్షం కాలంలో రోడ్డు పై నీరు నిలిచి బురద మయం కావటంతో అనేక గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.రోడ్డు మీద పాద చారులు నడవలేక నరకం చూశారు. నేషనల్ హైవేపై వున్న మునగాలకు ఇదేమి దుస్థితని నవ్వుకున్న పరిస్థితి.

ఎట్టకేలకు మునగాల మండల కేంద్రం నుంచి గరిడేపల్లి మండలం కీతవారిగూడెం వరకు రోడ్డు మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులను మంజూరు చేసింది. అందులో భాగంగానే మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మోక్షం లభించి గత కొద్దిరోజులుగా పనులు వేగంగా కొన సాగుతున్నాయి. ఏడు మీటర్ల వెడల్పు 680 మీటర్ల పొడవున సీ సీ రోడ్డు వేయనున్నారు. ఇదే రహదారిపై వున్న గణపవరంలో కూడా సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావటంతో పలు గ్రామాల ప్రజలు వాహదారులు ఊపిరి పీల్చుకున్నారు.



గతంలో ఈ రోడ్డు సక్రమంగా లేక పోవటంతో వాహన దారులు బరాఖత్ గూడెం నుంచి బేతవోలు మీదుగా మిర్యాల గూడెం. హుజూర్నగర్ పట్టణాలకు వెళ్ళేవారు. ప్రస్తుతం ఈ రోడ్డు బాగుపడటంతో గత వారం రోజులుగా మునగాలలో వాహల రద్దీ పెరిగింది. ఇక్కడి నుంచే గణపవరం మీదుగా మిర్యాలగూడెం రోడ్డుకు చేరుకుంటున్నారు. ఇంకావివిధ రకాల పనుల మీద చుట్టూ పది గ్రామాల ప్రజలు నిత్యం వందల సంఖ్యలో మునగాలకు వస్తుంటారు. రెండు వరుసల రోడ్డు అయినప్ప టికి సరైన వెడల్పు లేక ఇరుకుగా రద్దీ అధికంగా వుండటంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం వుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలపై ఆకతాయిలు ఇష్టానుసారంగా బైక్‌లు నడపటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. సీసీ రోడ్డు పై ప్రమాదాలు జరగ కుండా వుండేందుకు అక్కడక్కడ స్పీడు బ్రెకర్స్‌ను ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇంకా డ్రెయినేజి కాల్వల నిర్మాణం చేపట్టకుండా సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలా నిర్మాణం చేస్తే వర్షపు నీరు రోడ్డు మీద నిలిచి త్వరగా ద్వంసమయ్యే అవకాశం వుంటున్నారు. మరో నెల రోజుల్లో నిర్మాణ పనులు పూర్తయి ప్రజల కు రోడ్డు మరింత అందుబాటులో కి రానుందని తెల్సింది.

రోడ్డు కష్టాలు తీరాయి: గంధం సైదులు సామాజిక కార్యకర్త

మునగాల



మండల కేంద్రంలో వున్న ప్రధాన రహదారికి సీసీ రోడ్డు వేయటంతో ప్రజల కష్టాలు తీరాయి. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు ఈ రోడ్డును విస్మరించారని తెలిపారు. ఆర్అండ్ బి రోడ్డు గ్రామ పంచాయతీ పరధిలోకి రాదని పాలకవర్గం పట్టించుకోలేదని చెప్పారు. కనీసం రోడ్డుపై వున్న లోతైన గుంటలను పూడ్చేందుకైన శ్రద్ధ చూపించ లేదని ఆరోపించారు. బురద మయంగా మారిన రోడ్ల వైపు కన్నెత్తి కూడా చూడలేదని విమర్శించారు. ప్రధాన డ్రెయినేజీలు పూడిపోయిన సర్పంచ్‌లు కనీస చర్యలు చేపట్టలేదని చెప్పారు. చాలాకాలం తర్వాత గ్రామంలో సీసీ రోడ్డు వేయటంతో ప్రజల బాధలు తీరాయని చెప్పారు.

నెలలో పనులు పూర్తి చేస్తాం సత్యనారాయణ (ఆర్అండ్ బీ ఏఈ)



మరో నెల రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేస్తామని ఆర్అండ్ బి ఏఈ సత్యనారాయణ తెలిపారు. పనులు తుదిదశకు చేరుకున్నాయని చెప్పారు. డ్రెయినేజీ పనులు తమ పరధిలోకి రావని తెలిపారు. నిబంధనల మేరకే ఏడు మీటర్ల వెడల్పులో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. సీసీ రోడ్డు పైన అవసరమైన చోట రబ్బర్ స్పీడ్ బంప్స్ ఏర్పాటు చేసే అవకాశం వుందన్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అందాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 22 దరఖాస్తులు, డీఆర్‌డీఏకి 9 ధరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి 6 ధరఖాస్తులు మిగిలిన 21ధరఖాస్తులు వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని తదుపరి పరిశీలనకై అర్జీలను సంబంధిత అధికారులకి అందజేశారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిక్షయ్ సివిర్‌లో భాగంగా డిసెంబర్ 7 నుండి మార్చి 17 వరకు జరిగిన 100 రోజుల కార్యక్రమంలో దుర్భలమైన స్థితిలో ఉన్న 1,03,655 మందికి గాను 1,13,961 మందికి స్క్రీనింగ్ టెస్ట్‌లు చేశామని అందులో 17838 అనుమానతులను గుర్తించి టెస్ట్‌లు చేసి 491 మందిని టిబి రోగులను గుర్తించామని ఇప్పటి వరకు జిల్లాలో నెలకి రూ.1000 చొప్పున 6 నెలలకి రూ. 6000 లను 1911 మందికి రూ. 85,01,500 లబ్ధిదారుల అకౌంట్ లో వేయటం జరిగిందని 1983 మందికి న్యూట్రిషన్ కిట్లు అందజేశామని వారికి టాబ్లెట్స్ , న్యూట్రిషన్ కిట్స్ అందజేశామని చికిత్సను 6 నెలలు కొనసాగేలా ఆశవర్కర్లు, ఎయన్‌యమ్ లు, మెడికల్ అధికారులు తరుచుగా మాట్లాడాలని తెలిపారు. నిక్షయ్ సివిర్ కార్యక్రమంలో మంచిగా విధులు నిర్వహించిన 18-మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకి, 6-సీనియర్ ట్రీట్ మెంట్ సూపర్ వైజర్లకి, 3-సీనియర్ ల్యాబ్ సూపర్ వైజర్లకి,1-డిస్ట్రిక్ట్ ప్రైవేట్ పబ్లిక్ మేనేజ్మెంట్, 1-డేటా ఎంట్రీ ఆపరేటర్ కి స్టేట్ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి యమ్ హెచ్ ఓ అశోక్, డి పి ఓ యాదయ్య, డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలకు విద్యుత్ శాఖ జరిమానా విధించాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్



హుజూర్‌నగర్ పట్టణంలో శ్రీ చైతన్య (టెక్నో) పాఠశాల నడపబడుతున్న బిల్డింగ్‌కి కేటగిరి-2లో గరిష్టంగా ఒక కిలో వాట్ కరెంటును వాడుకునే సామర్థ్యానికి అనుమతి తీసుకుని అనధికారికంగా అంతకుమించి అధికంగా కరెంటు వాడుతున్న శ్రీ చైతన్య(టెక్నో) పాఠశాలపై విచారణ జరిపి విద్యుత్ అధికారులు జరిమానా విధించాలని, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హుజూర్నగర్ కరెంట్ డిపార్ట్ మెంట్ ఏఈ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ కరెంటు సర్వీస్ నెంబర్ 4290111084, యూనిక్ సర్వీస్ నెంబర్107478169 గల విద్యుత్తు సర్వీస్ కనెక్షన్‌ను ఒక కిలోవాట్‌కు అనుమతి తీసుకొని, గరిష్టంగా డిసెంబర్ నెలలో 4.24 కిలోవాట్స్, 2025 జనవరి నెలలో 4.86 కిలో వాట్స్ మరియు ఫిబ్రవరి నెలలో 6.04కిలో వాట్స్ విద్యుత్‌ను అనధికారికంగా ఉపయోగిస్తూ విద్యుత్ శాఖను మోసం చేస్తూ నీతి మాలిన చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. పట్టణంలోని ఒక పెద్ద పాఠశాల యజమాన్యం ఈ విధంగా చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారుడు బాదే నరసయ్య, సామాజిక కార్యకర్తలు ఠాగూర్, లింగం కృష్ణ, ఖాసిం పాల్గొన్నారు.

పట్టణంలో మౌలిక సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

పట్టణంలో నెలకొన్న మౌలిక సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు పల్లె వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాలో మాట్లాడారు. ఈ నెల 12 నుండి 23 వరకు సీపీఐ(ఎం) ప్రజా పోరుబాటలో భాగంగా పట్టణంలో అనేక వార్డులలో పార్టీ బృందం పర్యటించిందన్నారు. బృందం దృష్టికి అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, రహదారులు, భగీరథ పైపులైను గుంతలు, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి అనేక సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. పట్టణంలోని దద్దనాల చెరువులో ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. రామస్వామిగట్టు వద్ద నిర్మాణం పూర్తికావచ్చిన ఇండ్లను అర్హులైన పేదలకు ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకం ఈ నెల 30న ప్రారంభించబోతుందని, ఇప్పటికే రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు పెట్టుకున్న వారందరికీ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈనెల 26న కలెక్టర్ కార్యాలయం ముందు పేదల సమస్యల పరిష్కారానికి జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శీలం శ్రీను,ఎలక సోమయ్యగౌడ్, జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ, తుమ్మకొమ్మ యెనా, చిన్నం వీరమల్లు, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, తురక వీరయ్య, రేపాకల వీరస్వామి, కిషోర్, వెంకటేష్‌నాయక్, ముసిని శంభయ్య,పంగా వెంకటి, దుగ్గి వేణు, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరుపయ్య, బత్తిని అక్కమ్మ, తురక ముట్టమ్మ,బుద్ధి ప్రియాంక, రేపాకల వెంకన్నవ ట్టికూటి నాగేశ్వరరావు, వట్టికూటి విజయ్, షేక్ అహ్మద్, తురక విజయ్, దుర్గా, వడ్డాణపు రమా, దుగ్గి మమత, ఇందిరాల నాగలక్ష్మి పాల్గొన్నారు.

దేవాలయ చైర్మెన్‌గా రామకృష్ణ రెడ్డి

నవ తెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర, ఆంజనేయ దేవస్థానం ఆలయ చైర్మెన్‌గా అంబటి రామకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారాన్ని దేవాదాయ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు, ఈవో లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గూడెపు వెంకటేశ్వర్లు అంబటి రామకృష్ణారెడ్డిని చైర్మెన్‌గా ప్రతిపాదించగా కారంగుల వీరస్వామి బలపరిచారు. అనంతరం ఆలయ ధర్మకర్తలుగా గూడుపు వెంకటేశ్వర్లు, ఎగుటి నాగరాజు, కారంగుల వీరస్వామి, చింతిరాల సైదమ్మ ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, మండల నాయకులు మోర్తాల సీతారెడ్డి, శివగంగా లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకట్ రెడ్డి, గ్రామశాఖ దొండపాటి వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు వీరబాబు, కాంగ్రెస్ నాయకులు కాకునూరి రామిరెడ్డి, అంబటి రంగారెడ్డి, గుజ్జుల నరేందర్ రెడ్డి, చింతిరాల సురేందర్, చంద్రయ్య, నాగరాజు, లచ్చిరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటింటా సర్వే చేసి తెలుసుకొని ఆ గ్రామ పార్టీ శాఖ సమావేశంలో మాట్లాడారు. రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం మొదలు కాలేదని ముఖ్యంగా ఎస్సారెస్పీ కాలువ నీరు సరిగా అందించక వేసిన పంటలు ఎండిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి అర్హత కలిగిన వారికి ఇల్లరు నిర్మించాలని పింఛన్లు ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జాజిగాల ముత్తయ్య, గోవిందా చారి, నాగయ్య, చంద్రయ్య, ముత్తయ్య , యాదగిరి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో జిల్లా ఎస్పీ నరసింహన్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందాలచే సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం జాత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ ఎస్పీ నరసింహం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు విద్యార్థులు ఇంటర్నెట్ ఉపయోగించుకోవాలని వ్యక్తిగత వివరాలను ఎవరికి ఇవ్వద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కటారి నరసింహ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన సీపీఐ(ఎం) నాయకులు కటారి నరసింహ ఇటీవల మరణించారు. సోమవారం వారి సంతాప సభకు సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరై మాట్లాడారు. సీపీఐ(ఎం) పార్టీకి కటారి నరసింహ చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రపంచంలో కమ్యూనిస్టుల ప్రభావము చాలా దేశాలలో ఉన్నవని తెలిపారు. ఈ సంతాప సభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, తిరుమలగిరి మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, కడెం లింగయ్య, చిత్తలూరి సోమయ్య, మిట్టపల్లి లక్ష్మి, అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జా శ్రీనివాస్, తొండ గ్రామ శాఖ నాయకులు నాగులగాని వెంకన్న పాల్గొన్నారు.

రెండు లక్షల రుణ మాఫీ చేయాలి

నవతెలంగాణ-మునగాల



రైతులందరికీ రెండు లక్షల రుణ మాఫీ చేయాలని కొక్కిరేణి సింగిల్ విండో చైర్మెన్ చందా చంద్రయ్య అన్నారు. సోమవారం సంఘ కార్యాలయంలో రైతులతో నిర్వహించిన మహాజన సభలో వారు మాట్లాడారు. ప్రభుత్వ ప్రకటించిన విధంగా ఇంకా అనేక మంది రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ కాలేదని చెప్పారు. సన్నరకం వరి ధాన్యానికి ఐదు వందల బోనస్ ను ఖచ్చితంగా అందించే విధం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎప్పటి మాదిరిగానే ఎల్టీ లోన్లకు రిబేటు వర్తింప జేయాలని సూచించారు. రిబేటు లేని కారణంగా అనేక మంది రైతులు ట్రాక్టర్‌లోన్లు తీసుకునేందుకు ఆశక్తి చూపటం లేదని చెప్పారు. ఎల్టీ లోన్లకు 6శాతం రి బేటు ఇచ్చి రైతాంగాన్ని ప్రోత్స హించాలని గుర్తుచేశారు. స్వల్ప కాలిక దీర్ఘకాలిక రుణాల వసూళ్ల గడువు మార్చి నెలతో ముగుస్తు న్నందున గడువునుపెంచి రైతులకు వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు వీర రాఘవరెడ్డి, ప్రతాపరెడ్డి, గౌని శీను,రామ కోటిరెడ్డి, సంఘ సిఇఓ గల్లా సుధాకర్, చందా ప్రవీణ్, గణేష్ పాల్గొన్నారు.

26న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోతె



ప్రజా సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న జరుగు కలెక్టెడ్ ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని వెంటనే స్థానిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎండిపోయిన పంటలకు రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లయ్య బానోతు లచ్చిరాం చర్లపల్లి మల్లయ్య దోసపాటి శ్రీనివాస్ బూడిద లింగయ్య తెలుగు మధు చేగువేరా బానోతు వెంకన్న రమేషు శీలం సతీష్ పాల్గొన్నారు.

33 జిల్లాల కళాకారులతో దొడ్డి కొమరయ్య సినిమా

నవతెలంగాణ-హుజూర్ నగర్



తెలంగాణలోని 33 జిల్లాల కళాకారులతో దొడ్డి కొమురయ్య సినిమా నిర్మిస్తున్నట్లు సినీ దర్శకుడు సేనాపతి అన్నారు. హుజూర్నగర్ పట్టణంలోని బీసీ భవన్‌లో ఏర్పాటుచేసిన కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచి చరిత్ర కలిగిన దొడ్డి కొమరయ్య జీవితాన్ని సినిమాగా నిర్మించాలని ఆలోచనతో ఆయన చరిత్ర తెలంగాణ ప్రజలకు నేటితరం యువతకు అందించాలని ఉద్దేశంతో ఈ సినిమా నిర్మాణానికి ముందుకొచ్చినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలోని అనేక మంది కళాకారులు కు ఈ సినిమాలో అవకాశం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కొంత సినిమా షఉటింగ్ ప్రారంభమైందని సూర్యాపేట జిల్లాలో ఈ సినిమాకి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ త్వరలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా శ్రీనివాస్, గూడెపు దీప, కొట్టు బాబు, ధూళిపాల శ్రీనివాస్, చేపూరి నరసింహ చారి, బొడ్డు గోవిందరావు, కస్తాల రవి,పాలెల్లి వెంకటేశ్వర్లు, మెడిసిన్ మెట్ల సైదులు, దగ్గుబాటి బాబురావు, జే. ఉదయ్ కిరణ్, జే రాజా, కస్తాల రామకృష్ణ, వేల్పుల మోషన్, కస్తాల సైదులుపాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. ఎండి పోతున్న పంట పొలాలు

- అన్ని ప్రాంతాలకు సమానంగా నీళ్లివ్వాలంటూ రాస్తారోకో
- పోలీసులు 36ఎల్ కు నీళ్ళొదలడంతో ఆందోళన విరమణ



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

రబీ సీజన్లో వరి పంటకు నీళ్ల ఇవ్వలేమని ప్రభుత్వం చెప్పకుండా.. వచ్చే కొద్దినీటిని రైతులకు అందించడంలో అధికారులు పక్షపాతంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ రైతులు ఆందోళనకు దిగారు. ఆత్మకూర్(ఎస్) మండలం కోటి నాయక్ తండ వద్ద సూర్యాపేట- దంతాలపల్లి రోడ్డుపై ఎస్ఆర్ఎస్పి కాల్వ వద్ద సోమవారం రాస్తారోకో నిర్వహించారు. వారబంది ప్రకారంగా గోదావరి జలాలు ఇస్తామని చెప్పిన అధికారులు మెయిన్ కాలువ నుండి 2 రోజులు 22 ఎల్ కాలువకు, 2 రోజులు 36 ఎల్ కు, 2 రోజులు మెయిన్ కాలువ ద్వారా పెన్పహాడ్ వైపు నీళ్ల వదలాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యం చేయడం తో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు గేట్లు తీసి నీటిని మళ్లించడంతో మిగతా ప్రాంతాల పంట పొలాలు ఎండుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే సగానికి పైగా వరి పొలాలు ఎండి పోగా మిగతా పొలాలు కోత దశకు వచ్చాయని కనీసం ఆ కొద్ది నీటితో పొలాలు కాపాడాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత నాలుగు రోజుల మెయిన్ కెనాల్‌కు నీళ్లవెళ్తున్నా 36-ఎల్ కెనాల్‌కు నీళ్ల రాకపోవడంతో ఆ ప్రాంతానికి చెందిన రైతులు నిరసన వ్యక్తం చేస్తూ కలెక్టర్ రావాలంటూ నినాదాలతో ఆందోళన చేశారు. స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ సమాచారం తెలుసుకొని సంఘటనా స్థలానికి చేరుకునీ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఇరిగేషన్ ఏఈ సురేష్ వెంటనే క్రేన్ తెప్పించి 36యల్ కాలువ గేట్లు ఎత్తివేసి మెయిన్ కెనాల్ గేట్లను మూసివేశారు 36ఎల్ కాలువ ఆత్మకూర్ ఎస్ తో పాటు చివ్వెంల మండలం లోని కొన్ని గ్రామాలకు నీళ్ల వెళ్ళడం తో రైతులు ఆందోళన విరమించారు.

వేతనాలు, అలవెన్సులు వచ్చినా విధులకు హాజరు కాని ఇరిగేషన్ అధికారులు

రవి సీజన్లో గోదావరి జలాలు అందించడంలో ప్రభుత్వం విఫలం కాగా.. వచ్చిన కొద్ది నీటిని రైతులకు అందించుటలో ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. భారీ వేతనాలతో పాటు అలవెన్స్‌లు వస్తున్నప్పటికీ కనీసం కాలువల్లో వచ్చే నీరు ఎటు వెళ్తున్నాయి. ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి. అని చూసుకునే పరిస్థితిలో లేరు. కింది స్థాయిలో వర్క్ ఇన్స్పెక్టర్లు తప్ప ఏఈ నుండి డిఈ, ఈఈలు కూడా కాలువలో నీటిని పరిశీలించేందుకు సుముఖంగా లేరని తెలుస్తుంది. నీళ్ల సక్రమంగా అందకపోవడంతో రైతుల ఒత్తిడి జరుగుతుందని రావడం లేదా లేక ఇతర వ్యాపకాలు ఉండి మీకు సరవరాను పరిశీలించడం లేదని విమర్శలు వస్తున్నాయి. వారబంది ప్రకారం నీళ్ల ఇస్తున్నప్పటికీ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన అధికారులు నెలకు ఒకసారి కూడా కాలువల వైపు కన్నెత్తి చూడలేదని విమర్శలువస్తున్నాయి. కనీసం రైతులు ఆందోళనకు దిగిన ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ శాఖ అధికారులు స్పందించడం లేదని రైతుల ఆందోళన చేస్తున్నారు. గత రెండు నెలలుగా ఆత్మకూరు మండలంలో ప్రతి వారబంది సమయంలో నీళ్ల పంపిణీలో అధికారులు నిర్లక్ష్యం పక్షపాతం ,ఇస్తున్నారని రైతులు వందలాదిమంది రోడ్డుపై రాస్తారోకోలు ఆందోళన చేస్తున్నప్పటికీ ఏ ఒక్క అధికారి సంఘటన స్థలానికి చేరుకోవడం లేదు. కోటి నాయక్ తండ వద్ద మెయిన్ కెనాల్ కు ఉన్న గేట్లకు ఏకంగా వెల్డింగ్ లు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారింది. భారీ వేతనాలతో పాటు ఇతర అలవెన్స్ కారు అలవెన్స్ కింద ఒక అధికారికి 35 నుంచి 40 వేల రూపాయలు వస్తున్నాయని నెలలో ఒకసారైనా కాలువలను పరిశీలించేందుకు రావడంలేదని రైతులు ఆరోపణ చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి కాలువల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

- ఏప్రిల్ 2 నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

నవతెలంగాణ-సూర్యాపేట



దేశ స్వతంత్ర పోరాటం నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం, మతోన్మాద శక్తుల నుండి భారత దేశాన్ని కాపాడుకోవడానికి, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితం కావాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, హ్యాండిక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌లు అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ జిల్లా సన్నహాక సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగ పరిరక్షణ కోసం, శాంతి, అహింసా సిద్ధాంతం వ్యాప్తి చేస్తూ ఎఐసిసి నాయకులు, భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4 వేల కిలోమీటర్ల భారత జోడో పాదయాత్ర నిర్వహించారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మైనారిటీల దుకాణాలను బుల్ డోజర్లతో కూల్చి వేస్తున్నారని వారు విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేసి మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల ఆలోచనా విధానం, సెక్యులరిజం, భావజాలాన్ని ప్రజలకు వివరించాలని, మనువాద సిద్ధాంతం పై పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చకిలం రాజేశ్వరరావు, వీరన్న నాయక్, కక్కిరేణిశ్రీనివాస్, అంజాద్ అలీ పాల్గొన్నారు.

వెంకెపెల్లి నుండి కోడూరుకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-నూతనకల్

వెంకేపెల్లి నుండి కోడూరు వరకు పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వెంకేపల్లి శివారులో గల పాలేరు వాగును పరిశీలించి మాట్లాడారు. వర్షాకాలంలో ఈ గ్రామ ప్రజలు వాగు అవతల ఉన్న వ్యవసాయాన్ని సాగు చేయడానికి ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన ఆడేపు సోమయ్య అనే వ్యక్తి వాగు దాటుతున్న సమయంలో కొట్టుకొని పోయి గుండ్ల సింగారం వద్ద దరికి చేరిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. రైతులు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి ప్రజాప్రతినిధులు నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కిషోర్‌ని గతంలో కలిశామని ఎన్నికల కోడ్ కారణంగా ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదని అన్నారు. ప్రస్తుత శాసనసభ సభ్యులు మందుల సామెల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బత్తుల జనార్ధన్ గౌడ్, గజ్జల శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ నాయకులు పచ్చిపాల మల్లయ్య, దూదిగా రాములు, చంద్రయ్య, భాస్కర్, సోమల్లు మల్యాల లింగయ్య పచ్చిపాల చిన్న మల్లయ్య, పాల్వాయి గోపాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన ట్రస్ట్ చైర్మెన్‌గా పులిమామిడి బ్రహ్మాచారి



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు చైర్మెన్‌గా పులిమామిడి బ్రహ్మాచారిని ఎండో మెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి చైర్మెన్‌గా సోమవారం ఆమోదించారు.ట్రస్టు సభ్యులు పాములపర్తి రామ కృష్ణాచారి, పాములపర్తి వెంకటేష్‌చారి, పులి మామిడి భాస్కర్‌చారి, కూరాకులలక్ష్మి, వారితోపాటు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా చైర్మెన్ బ్రహ్మాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతానని వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వడ్లకొండ ఉపేందర్ చారి,మర్యాలసంగం అధ్యక్షులు పాములపర్తినరసింహచారి, విశ్వకర్మలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీరేశంకు సర్వేజనా సుఖినోభవంతు సంస్థచే అవార్డు ప్రదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన పసుపునూరు వీరేశంకు ఆదివారం రాత్రి హైదరాబాదులో సుందరయ్య కళాభవన్ వద్ద జరిగిన అవార్డ్స్ ప్రదానోత్సవం లో సర్వేజన సుఖినోభవంతు జాతీయ సంస్థ చే అవార్డ్స్ పలు సేవలకు గాను, సేవ రత్న అవార్డు, ఉగాది పురస్కార్ అవార్డు, రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మెన్ దైవజ్ఞశర్మ చేతుల మీదుగా అందుకున్నారు.అన్నదానాలు, వస్త్రధానాలు, రక్తదాన శిబిరాలు, చలి వేంద్రాలు, కరోనా సమయంలో కూడా సేవలు అందించినట్లు అవార్డు గ్రహీత పసుపునూరు వీరేశం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.



బునాదిగాని కాలువ పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-వలిగొండ

బునాది గాని కాల్వపనులను వెంటనే ప్రారంభించి కాలేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు సాగు నీరందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు. సోమవారం బునాది గాని కాల్వపనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేసి కాలేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను బునాది గాని కాలువలోకి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి మళ్లించాలని, ప్రస్తుతం మండల వ్యాప్తంగా ఎండిపోయిన 1000 ఎకరాల పంట పొలాలకు చెందిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ తుర్కపల్లి గ్రామంలో బైక్‌యాత్రను ప్రారంభించారు.మొగిలిపాక, కేర్చిపల్లి, పులిగిల్ల సుంకిశాల మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకున్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా బునాదిగాని కాలువ పనులు ఉన్నాయనిన్నారు.పాలకులు ఎందరు మారినా కాల్వ తీరు మాత్రం మారలేదన్నారు.2006లో శంకుస్థాపన చేసి 18 ఏండ్లవుతున్నా నేటికీ అతీగతీ లేకపోవడం, రైతులకు సాగునీరు అందించలేని పరిస్థితులు దాపురించయన్నారు.బీబీనగర్ మండలం మక్తఅనంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 98.64 కిలోమీటర్ల కాలువ తీయాల్సి ఉండగా కేవలం నేటికీ 34 కిలోమీటర్లు మాత్రమే పైపైన తవ్వి వదిలేశరన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండుసార్లు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పరిస్థితి ఐదు సార్లు ప్రభుత్వాలు మారినా కాల్వ మాత్రం పూర్తి చేసి రైతులకు నీరందించిన పరిస్థితులు లేవన్నారు.



ఇటీవల కాలంలో 260 కోట్లతో కాల్వ పూర్తి కోసం ప్రతిపాదనలు పంపినట్టు బడ్జెట్‌లో నిధులు విడుదల చేస్తున్నట్లు జరిగిన ఇది ప్రచారానికి తప్ప కార్యచరణ చేపట్టలేకపోయారన్నారు.వలిగొండ మండలంలో 10 గ్రామాలకు ఈ కాల్వ ద్వారా సాగునీరందే అవకాశం ఉన్నప్పటికీ నీరందక ఈ సంవత్సరం సుమారు మండలవ్యాప్తంగా వెయ్యి ఎకరాల్లో పంటనష్టంవాటిల్లిందని, నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.30 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బునాది గాని కాలువ పనులను వెంటనే ప్రారంభించి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తిచేయాలని కోరారు.ఈ కాలువ పైభాగం నుండి వెళ్తున్న కాలేశ్వరం కాలువ ఎర్రంబెల్లి ఏదుమోట్ల బావి సరిహద్దులో తూమును ఏర్పాటు చేసి బునాదిగాని కాలువలోకి గోదావరి జలాలను మళ్లించాలని పహిల్వాన్ పురం చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు సాగునీరుందించాలని కోరారు.గోకారం చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చి నార్కట్పల్లి మండలం వరకు గోదావరి జలాలను అందించాలని కోరారు. వలిగొండ చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చి గోదావరి జలాలతో నింపి మోత్కూరు మండలం పాలడుగు వరకు గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశార.ు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని భువనగిరి, తుంగతుర్తి,నకిరేకల్ ఎమ్మెల్యేలు పనులు పూర్తి చేసేందుకు వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు సాగునీరు అందించేందుకు శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి,వాకిటి వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మొగిలిపాక గోపాల్, సిపిఎం మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి, కొండే కిష్టయ్య,కల్యాణి రామచందర్,కర్ణకంటి యాదయ్య,బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం,కవిడే సురేష్, కల్యాణి ముత్యాలు, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సీపీఐ(ఎం) తుర్కపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పలుసం స్వామి, నాయకులు రాదారపు మల్లేశం, తుమ్మల సంజీవరెడ్డి,దొడ్డి భిక్షపతి, పల్సం లింగం,చేగురి నగేష్,వేముల నాగరాజు, ఏటెల్లి నరసింహ, లోడే మల్లేశం, బొక్క వెంకటొరెడ్డి,కొండూరుసత్తయ్య,గూడూరుబుచ్చిరెడ్డి,చేగురి నరసింహ, పాక జయ రాములు,జక్కా రాఘవ రెడ్డి, నారి రామస్వామి,పోలేపల్లి స్వామి,మారబోయినముత్యాలు,వరికుప్పల శంకరయ్య, బందారపు ధనంజయ, వీరస్వామి, వేముల అమరేందర్, ఈర్ల రమేష్,దయ్యాల నరసింహ,మైసొల్ల నరేందర్, వేముల లక్ష్మయ్య, బత్తుల నరసింహ, పెద్ద బోయిన భీమరాజు, వడ్డెమానిమధు, సందెల శ్రీకాంత్, మారబోయిన ప్రశాంత్, వేముల నరసింహ,పోలేపల్లి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీలను స్వీకరించారు.సంబంధితఅధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరిం చాలన్నారు.అందులో రెవెన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2,దేవాదాయశాఖ, సంక్షేమ, లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్‌లకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బత్తిని రాజమ్మ దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమత్‌పల్లి గ్రామంలో భువనగిరి మహిళా పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ బత్తిని రాములుగౌడ్ తల్లి కీర్తిశేషులు బత్తిని రాజమ్మ ఇటీవలనే మరణించగా, సోమవారం గ్రామంలో దశదినకర్మ నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే బూడిదభిక్షమయ్యగౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ అర్జునయ్య, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, మాజీఎంపీపీ అతికేం లక్ష్మీనారాయణగౌడ్, యాదగిరిగుట్ట బీఆర్‌ఎస్ నాయకులు కోల వెంకటేష్ గౌడ్, వారి కుటుంబసభ్యులు బత్తినిమల్లేశం, బత్తిని బాలనరసింహ, బత్తిని శ్రీనివాస్, బత్తినిశేఖర్, బత్తినిశ్రీధర్, బత్తినివెంకటేష్, గ్రామస్తులు కొండాపురం ఉపేందర్, శ్రీను పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం

● వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ రాజేష్ పైలెట్

నవతెలంగాణ-బొమ్మలరామారం



తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం గొప్ప వరం లాంటిదని ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని భువనగిరి వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ రాజేష్ పైలెట్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపాధిఅవకాశాలను కల్పించడానికి స్వయంఉపాధి పథకం తీసుకురావడం జరిగిందని, ఇది మంచి పరిణామం అన్నారు.ప్రతి లబ్దిదారునికి గరిష్టంగా రూ.4 లక్షలు అందజేస్తున్నారని,ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 5న చివరి అవకాశం ఉంటుందన్నారు. అప్లికేషన్ అభ్యర్థులకు జూన్ 2న మంజూరుపత్రాలు అందజేస్తారన్నారు.ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రుద్రాల స్వామికి డాక్టరేట్

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రుద్రాల స్వామి సమాజంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్, గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ వారు 2025 గాను డాక్టరేట్ పట్టాకు ఎంపిక చేసారు.ఈనెల 23న పాండిచ్చేరిలో జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ పట్టాను. మైసూర్ విభ ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ అంబికా నజరత్ ప్రెసిడెంట్ దుర్గానిధిస్టాలిన్, గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జార్జ్ ఫ్రెయండ్ పీటర్ అందించారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రుద్రాల స్వామి డాక్టరేట్ అందుకున్నందుకుగాను స్వామి

భువనగిరి డీసీపీని కలిసిన లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా వచ్చిన డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన అక్షాన్స్ యాదవ్‌ను లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిశారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్‌నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను సమ న్యాయం చేయాలని, మాదకద్రవ్యాలు, కల్తీని నివారించాలని, జిల్లాలోని మోడల్ స్కూల్ వద్ద సాయంత్రం వేళలో పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలీస్‌స్టేషన్‌లో సత్వరన్యాయం జరిగే విధంగా చూడాలని, జిల్లాలోని వివిధ సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను చట్టబద్ధంగా పరిష్కరిస్తామని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌నాయక్, సమూదర్ నాయక్,శ్రీను నాయక్ పాల్గొన్నారు.ని గ్రామానికి చెందిన ఆయన స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2008-2009 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన ఉపాధ్యాయులు అన్నమ్మ, ఫాతిమా, గీత, అండాలు, పద్మజ, సృజన కుమారి, అరుణశ్రీలను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బండస్వాతి, రేఖ, శ్రీలత మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బోరు వేయించి మున్సిపాలిటీకి అప్పజెప్పిన విప్లవ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

వేసవికాలంలో నీటి కొరత ఉందని తెలుసుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రజలకు మంచినీటి సౌకర్యం, ఇతర అవసరాల కోసం కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్‌గౌడ్ సోమవారం తన సొంత భూమిలో బోరు వేయించి, ఆ బోరును మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి అప్పగించారు.ఈ సందర్భంగా కమిషనర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజల అవసరాలు తెలుసుకొని, ఇంత చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విప్లవ్‌కుమార్‌గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రాములు, మాజీ ఉపసర్పంచ్ అన్నమోని గోవిందరాజు, సంతోశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం

27న సీపీఐ(ఎం) పాదయాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు, ఈనెల 27వతేదీన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కోరారు.మండల కేంద్రంలో సోమవారం ఆలేరు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం సీనియర్ నాయకులు సుధగాని సత్యరాజయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు.ఆలేరు నుండి శ్రీనివాసపురంకు వెళ్లే పాత జనగామ హైవే దారిలో గుండ్లగూడెం దగ్గర ఉన్న రైల్వేగేటు దగ్గర అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటుచేసి, నాలుగు గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. పాతహైవే దారి పూర్తిగా గుంతల మాయమై అనేక ప్రమాదాలకు కారణం అవుతూ, ప్రయాణికులు మృత్యువాత పడిన పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు.పాత హైవే దారిని పూర్తిగా బీటీ రోడ్డు వేసి మరమ్మతులు చేయాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఆలేరు మండలానికి వచ్చే కాలువలను 2006లో తవ్వినవి ఇంతవరకు అట్టి కాలువలలో నీరు ప్రవహించిన పరిస్థితి లేదని చెప్పారు. దేవాదుల ద్వారా నీరు వదిలితే ఈరోజు పటేల్‌గూడెం, శ్రీనివాసపురం, కొలను పాక గ్రామాలలో అత్యధిక వరి విస్తీర్ణం ఎండిపోకుండా ఉండేదని వివరించారు. కాలువలలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని వదలాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆలేరు ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని, నూతన పెన్షన్లు ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య, అందే అంజయ్య, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, గ్యారా భాస్కర్, గ్యార అశోక్, దండు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు అభివృద్ధిలో వెనుకబడిన నియోజకవర్గం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు నియోజకవర్గం ,అన్ని రంగాలలో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిపోయిందని, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం శాసనసభలో తెలిపారు. నియోజకవర్గం కరువు పీడిత ప్రాంతమని, వెనుకబాటు గురైందని, ఉపాధి అవకాశాలు లేక కేవలం వ్యవసాయంపై ఆధారపడి ప్రజలు జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఆలేరు మండలానికి పక్కనే ఉన్న తపాస్‌పల్లి, నవాబుపేట కాంగ్రెస్ ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టుల నుండి కాల్వలలో పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాయంలో తుంగ తీయని కారణంగా, సాగు నీరు అందకపోవడంతో ఆలేరు ,రాజపేట ,గుండాల మండలాలలో పంటలు ఎండిపోయాయని సభా దృష్టికి తీసుకువెళ్లి ఆవేదన వ్యక్తం చేశారు. నేటి పారుదల శాఖమంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో 100 చెరువులు నీటితో నింపించినట్లు చెప్పారు.నవాబ్‌పేట, తపస్పల్లి రిజర్వాయర్ల నుండి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. గంధ మల్ల ప్రాజెక్టు నిర్మాణానికి మంత్రివర్గం తీర్మానం చేసిందని కృతజ్ఞతలు తెలిపారు. రాజపేట మండలం పక్కనే ఉన్న మల్లన్న సాగర్ ద్వారా ఎనిమిది కిలోమీటర్ల మేర కాలువ పనులు చేపట్టినట్లయితే, 20 గ్రామాలలో సాగు తాగునీరు సమస్య తీరుతుందని చెప్పారు.

రాజగోపాల్‌రెడ్డికి దక్కనున్న మంత్రి పదవి

● మంత్రివర్గ విస్తరణలో దక్కనున్న చోటు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి దక్కనున్నట్లు తెలుస్తుంది. ఉగాది సందర్భంగా చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణలో రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి దాదాపుగా ఖరారు అయినట్లేనని తెలుస్తుంది.మంత్రి అవ్వాలన్నది ఆయన చిరకాల కోరిక.అందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు.ఎన్నికల ముందు కాంగ్రెస్ అధిష్టానంతో హామీ సైతం తీసుకున్నాడట.మంత్రి పదవి రాగానే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఆయా శాఖల అధికారులతో చర్చించి ప్రణాళికల సైతం చేసి సిద్ధంగా ఉంచుకున్నట్లు తెలుస్తుంది. కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర విస్తరణ తాజాగా మళ్లీ తెరమీదికి వచ్చింది. ఉగాది పండుగను సందర్భంగా మంత్రివర్గ విస్తరణ చేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణలో ఈసారి రాజగోపాల్‌రెడ్డికి తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు కాంగ్రెస్ అధి నాయకత్వం



సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరు ఉండాలన్నది అధిష్టానానిదే తుది నిర్ణయమని ముఖ్యమంత్రి ఇప్పటికే పలుమార్లు వెల్లడించారు.అధిష్టానం రాజగోపాల్ రెడ్డికి మొదట్లోనే హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది.119 అసెంబ్లీ స్థానాలున్న తెలంగాణ శాసనసభలో 15 శాతం అంటే 17 మంది మంత్రులు కొనసాగాల్సి ఉంది.2023 డిసెంబర్ 7న ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఇంకా ఆరుగురికి మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన అవసరం ఉంది.మంత్రి పదవి ఆశిస్తున్న వారిలో అత్యధికులు ఉండడం వల్ల వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు తుది రూపం చేరుకున్నట్లు తెలుస్తుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.ఆయన ప్రయత్నం ఉగాదితో నెరవేరన్నట్లు ప్రచారం జరుగుతుంది.

భగత్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామంలో మెయిన్‌రోడ్డు నుండి సీపీఐ జెండా దిమ్మె వరకు వరకు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కాగడాలతో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే దేశభక్తి నింపుకొని విప్లవ మార్గంలో పయనించి సోషలిస్టు పార్టీని స్థాపించి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన నూనుగు మీసాల యువకుడు భగత్‌సింగ్ అని, ఆయన మార్గంలో యువత పయనించాలని కోరారు.భగత్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, భగత్ సింగ్ జయంతి వర్ధంతులను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు చిప్పలపల్లి వంశీకుమార్, చెరుకు శివరాజ్ శ్రీనివాస్ , ఉప్పుల వంశీ, చిప్పలపల్లి బన్నీ, ముఖేష్,మహేష్, సాయివేణు,తదితరులు పాల్గొన్నారు.



తాజ్‌పూర్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిములకు బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తాజ్‌పూర్ ముస్లిం ప్రజలందరూ ర్యాకల శ్రీనివాస్ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నంటిని ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని, వివేకాన్ని ఇవ్వాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



షరత్తుల్లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అడ్డగూడూరు మండలం మూడవ మహాసభ పట్టేటి యాదగిరి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహాసభకు ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లాసహాయ కార్యదర్శులు జక్కా దయాకర్‌రెడ్డి, ఉప్పుల కొమరయ్య మాట్లాడారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలన్నింటిని రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే విడుదల చేయాలని కోరారు.అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని ,పెండింగ్ ప్రాజెక్టులకు కావాల్సిన నిధులు వెంటనే విడుదల చేసి టెండర్లు పిలిచి కాలువలు మరమ్మతులు చేసి వ్యవసాయ రంగానికి సాగునీరు, గ్రామాలలో తాగునీరు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో సీపీఐ జిల్లా నాయకులు దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య,పార్టీ మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బెల్లి శ్రీకాంత్, చెడిపల్లి రవీందర్, బోనుగ సుదర్శన్‌రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, బొంగు లింగయ్య,జక్కుల దుర్గయ్య, ఎల్లాంల నరేష్,పట్టేటి యాదగిరి, తిరుపతి లక్ష్మీనారాయణ, గుడిలి యాదయ్య, ముక్కాముల మహేష్, గొలుసుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఇదే..

అధ్యక్షులుగా భానుగా సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సోలిపురం నాగిరెడ్డి, ప్రధానకార్యదర్శిగా చెడిపల్లి రవీందర్,సహాయ కార్యదర్శిగా బొంగు లింగయ్య, కోశాధికారిగా జక్కుల దుర్గయ్య, మరో తొమ్మిది మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని పలువార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.ఈవిషయమై ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ బాఆ కొండల్‌రావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పట్టణంలో హుస్నేనాబాద్ ఇందిరమ్మ కాలనీలో నీటి ఎద్దడి, రోడ్లు, మోరీల సమస్య ఉన్నదని, కాలనీలో కట్టిన వాటర్ ట్యాంకు కృష్ణ నీరు నింపి కాలనీ ప్రజలకు సరఫరా చేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అర్బన్ కాలనీ ఒకటో వార్డు పాతవి వేరా వెనుక భాగంగలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.శ్మశానవాటికకు వెళ్లే దారిలో రోడ్డును నిర్మించాలని, వివిధ వార్డులలో నెలకొన్న డ్రయినేజీ, వీధిలైట్లు, కోతుల, కుక్కల బెడద తీవ్రంగా ఉన్నందువలన ఈ సమస్యలపై కమిషనర్ వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు దండుగిరి, కొలుపుల కృష్ణ, ఎనబోయిన లింగమూర్తి పాల్గొన్నారు.



దశరథను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం బాదురుపేట మాజీ సర్పంచ్ జంపాల దశరత ఆరోగ్యం క్షీణించి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందు తుండగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి మంచి వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని కోరినట్లు తెలిపారు.

శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి దేవి వారాల సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సుప్రభాతం, గణపతి పూజ, శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి విశేష పంచామృత అభిషేకం, సహస్రనామ పుష్పార్చన, ధ్వజారోహనం, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ప్రధానకార్యదర్శి ఊదరి శంకర్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, సభ్యులు ఎల్కరాజు నాగరాజు, చింతల ప్రభాకర్‌రెడ్డి, గుజ్జులసురేందర్‌రెడ్డి, కానుగు శేఖర్, ఉష్కాగుల శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, ఆరుట్ల లింగస్వామి, చెవగోని మహేశ్‌గౌడ్, నకిరేకంటి శ్రీశైలం, ఊదరి యాదయ్య, నల్ల గణేశ్, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, గట్టు పవన్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com



రైతు కంట నీరు..

ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్ల ముందే ఎండిపోతుంటే రైతులు కన్నీంటి పర్యంతమవుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు పంటను కాపాడుట కోసం ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. కొంతమంది బోర్లు వేసి విఫలమగుతుంటే మరి కొంతమంది రోజుకు 500 నుండి1000 రూపాయలు ఖర్చులు చెల్లించి ట్యాంకర్ల ద్వారా పంట పొలాలకు నీరు అందిస్తున్నారు.

- ఎండిపోతున్న వరిచేలు, కూరగాయల తోటలు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- కాపాడుకునేందుకు అష్టకష్టాలు
- ప్రత్యామ్నాయం కోసం రైతు పాకులాట
- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలో 80 శాతం జనాభా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు.ఉపాధి అవకాశాలు లేక చదువుకున్న యువత సైతం వ్యవసాయ పనుల్లో నిమగ్నమైనారు.మండల వ్యాప్తంగా యాసంగికి 4430 ఎకరాలలో వరి,22 ఎకరాలలో పుచ్చ,98 ఎకరాలలో వేరుశనగ,95 ఎకరాలలో మొక్కజొన్నమరో 5-10 ఎకరాలలో టమాట,బంతి ఇతరత్రా కరగాయల పంటలను సాగు చేస్తున్నారు.గత కొన్ని రోజులుగా భూగర్భ జలాలు అడుగంటడంతో మండలంలోని పలు గ్రామాలలో నీటి ఎద్దడి కారణంగా దాదాపు 300 ఎకరాలలో వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయి.మరి కొద్ది రోజులలో మరో 100 నుండి 200 ఎకరాలలో పంటలు ఎండిపోయే పరిస్థితి కనబడుతున్నది.

సాయం కోసం ఎదురుచూపు

పంట మొదట దశలో పంటలకు కొంత తెగుళ్ల సోకి ఎండిపోతే తెగుళ్ల బారిన పడకుండా పంటను కాపాడుకుంటూ వచ్చిన రైతుకు ప్రస్తుతం పంట పొట్ట దశలో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతుంటే చేసేదేమి లేక ఎండిన పంట పొలాలలో పశువులను మేపుతూ బోరున



విలపిస్తున్నారు.యాసంగి పంటకు పంటకు ఎకరానికి 20 నుంచి 30 వేల పెట్టుబడి ఖర్చు వచ్చిందని మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎండిన పంట పొలాలను గుర్తించి సాయం అందించాలని కోరుతున్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి
రైతు ఫంగ శ్రీను (ఎరగండ్లపల్లి)



నేను 8 ఎకరాలలో వరి పంట వేస్తే భూగర్భ జలాలు అడుగంటడంతో ఆరు ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయింది.ఇటీవల 8 బోర్లు ఒక్కొక్కటి 800 ఫీట్ల లోతులో వేసినా కూడా నీళ్లు పడలేదు.ప్రభుత్వం గుర్తించి రైతులను ఆదుకుంటే బాగుంటుంది.

2 ఎకరాల టమాట తోట ఎండిపోయింది
ఉప్పునూతల పురేందర్ (ఎరగండ్లపల్లి)

నేను రెండు ఎకరాలు టమాట తోటను సాగు చేశాను భూగర్భ జలాలు అడుగంటడంతో నా రెండు ఎకరాల టమాట తోట పూర్తిగా ఎండిపోయింది.అప్పు తెచ్చి మరి పెట్టుబడి పెట్టాను ప్రభుత్వం ఆదుకోవాలి.

ఎకరానికి 30 వేల సాయం అందించాలి
ఏర్పుల యాదయ్య ,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి



ప్రభుత్వం ఎండిన పంట పొలాలను గుర్తించి సకాలంలో ఎకరానికి 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలి లేనిపక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

ఎండిన పంటలను గుర్తిస్తున్నాం
మండల ఏవో సోమేష్



భూగర్భ జలాలు అడుగంటడంతో మండలంలోని కొన్ని గ్రామాలలో పంటలు ఎండిపోయాయి.ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్నాం.ఇప్పటికే 150 ఎకరాలలో పంటలు ఎండినట్టు గుర్తించాము ఇంకా పెరిగే అవకాశం ఉంది.యాసంగి ఎండిపోయిన పంట పొలాలకు సంబంధించిన అప్డేట్ ను ఎప్పటికప్పుడు పై అధికారులకు అందజేస్తున్నాం.

ఎండిన పంట పొలాలకు ఎకరానికి రూ.30 వేలివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఇటీవల కాలంలో నీటి ఎద్దడికి నల్గొండ మండలంలో సుమారు 2003 ఎకరాలు వరి పంట ఎండిపోయిందని ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా నల్లగొండ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ ఎమ్మార్వో తన్వితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు రూ.4 వేలకు పెంచుతామనే మాట బూటకమని అన్నారు. రైతుబంధు రైతు రుణమాఫీ ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ఉందని తెలిపారు. . అన్నారెడ్డి గూడెం, దోమలపల్లి గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి కూలిపోయే దశకు చేరాయని పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే అర్హులైన పేదలకు ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నలగొండ మండల పరిధిలోని చందనపల్లి గ్రామానికి శాపంగా మారిన చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్ కుమార్, గోలి నరసింహ, కట్ట అంజయ్య, ముక్కామల యాదయ్య, రాములు, చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. లక్ష్మీనారాయణ



నంతెలంగాణ-త్రిపురారం

మండలంలో వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్అండ్‌బి రోడ్లు,మురికి కాలువలు, సీసీరోడ్లు, మంచినీళ్ల తదితర సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం త్రిపురారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ జి ప్రమీలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రజా పోరుబాట పేరుతో సమస్యలపై సర్వేలు నిర్వహించామని ఈ సందర్భంగా మా దృష్టికి మునగబాయి గూడెం నుండి ముకుందాపురం వరకు, త్రిపురారం నుండి రాగడప,బడాయి గడ్డ నుండి వయా బెజ్జికల్ త్రిపురారం వరకు ఆర్ అండ్ బి రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని అనేక గ్రామాల ప్రజలు ఈ రహదారుల గుండా ప్రయాణిస్తూ నిత్యం ప్రమాదాల గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న కలెక్టరేట్ మహా ధర్నా నిర్వహిస్తున్నామని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు.అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను,మండల నాయకులు కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, కె బిక్షం,రేమిడాల రామచంద్రు,కె కోటయ్య, డి హుస్సేనమ్మ మధు, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-చండూరు



నేర్మట గ్రామపంచాయతీ, బస్టాండ్ ముందుమురికి కాలువ సరిగ్గా లేకపోవడంతో మురికి కాల్వ యందు ఈగలు, దోమలు ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోనినేర్మట గ్రామంలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు సమస్యలపై సర్వే నిర్వహించారు. గ్రామానికి చుట్టుపక్కల ప్రాంతాలైన పుల్లెంల, గొల్లగూడెం, బంగారిగడ్డ, లెంకలపల్లి, శేరి గూడెం, ఈ గ్రామాలకు లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులుఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, బల్లెం వెంకన్న,ఈరగట్ల నరసింహ, బొమ్మరగోని యాదయ్య, దాసరి రాములు, నారపాక నరసింహ, శంకర్, గ్రామ ప్రజలు బొమ్మరగోని నాగరాజు, సతీష్, బుర్కల నవీన్, బొడిగె నగేష్, బుర్కల సైదులు, రావుల రవి, పగిళ్ల స్వామి పాల్గొన్నారు.

ధాన్యం దిగుబడి అధికంగా ఉన్నందున ప్రత్యేక ఏర్పాటు చేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామ పరిధిలోగల సురేంద్రపురి వాసవి సత్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో రబీ 2024-25(యాసంగి) ధాన్యం సేకరణకు సంబంధించి సంబంధిత అధికారుల సన్నాహక సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉన్నందున దానికి సంబంధించిన ఏర్పాట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లాలో సుమారు 275000 ఎకరాల వరిపంట సాగు చేసినందున సుమారుగా 7.00 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని, కొనుగోలు కేంద్రాలకు 4,50,000 టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు.అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య పూర్తి సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. నిర్వాహకులు ఏప్రిల్ మొదటి వారం నుండి, ధాన్యం వచ్చిన ప్రాంతాలలో స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచన చేశారు. పంట పొలాల వద్ద దశలవారీగా నియంత్రణకు గాను అధికార యంత్రాంగం చర్యలను మొదలుపెట్టింది. వరి పంటను అపరిపక్వంగా కోయడం ద్వారా, తాలు శాతం ఎక్కువగా వస్తుందని పచ్చి పంటను కోయడం నేరంగా పరిగణించబడుతుందని, దాని కొరకు హార్వెస్టర్ యజమానులు తగు చర్యలు తీసుకొని కేవలం పూర్తిగా ఎండిన పంటను మాత్రమే కోతలు చేపట్టాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు, ఏవోలు వరి కోతలను నియంత్రించాలని కోరారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని, తూర్పారబట్టి, ఆర బెట్టి తగిన తేమ శాతం వచ్చాక, ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని తెలిపారు. అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రంలో సరిపడు తేమ యంత్రాలు, పాడీ క్లీనర్‌లు అందజేయాలని కోరారు. ఆదేవిధంగా జిల్లాకు అయిదు ఆటోమేటెడ్ పాడీ క్లీనర్‌లు కేటాయించినందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే గోనె సంచులు మిల్ పాయింట్ నుండి రవాణా అవుతున్నందున వాటిని సరియగు ప్రదేశంలో భద్ర పరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత, తూనికలు కొలతలు అధికారులు, పీఏసీఎస్ బ్యాంకుల సీఈవోలు పాల్గొన్నారు.

నిర్బంధ, అరాచక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



ప్రజాసమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు తో నిర్బంధించి కేసులు నమోదు చేయడం కాంగ్రెస్ అరాచక పాలనకు నిదర్శనమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద బీబీనగర్ ఇందిరమ్మకాలనీలోని ఇంటి, ఆస్తి పన్ను చెల్లించినా కానీ అట్టి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు అక్రమ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేయడం తప్పులు చేసిన అధికారులను వెనకేసుకొని రావడమే అవుతుందన్నారు.ప్రభుత్వ పెద్దలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కనుసన్ను ల్లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు, ఇందిరమ్మ కాలనీ అనుకొని ఉన్న వీజీపీ వెంచర్ లో గ్రామపంచాయతీకి కేటాయించిన నాలుగెకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులు విక్రయిస్తే పంచాయతీ అధికారి ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే అందులో మీ వాటా కూడా ఉందని అనుమానించాల్సి వస్తుందని తెలిపారు.పంచాయతీరాజ్ చట్టాన్ని బీబీనగర్‌లో అమలు చేసే క్రమంలో ఎంపీఓ ఇచ్చిన రిపోర్టు అది తన వ్యక్తిగతమని పంచాయతీరాజ్ చట్టాన్ని పక్కనపెట్టి ప్రభుత్వ పెద్దల ప్రలోభాలకులోనై ఇచ్చినట్టుగా ఉందన్నారు.ఎంపీఓ, ఆపై అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈనెల 19 న్న కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు, పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు సతీష్, శ్రావణ్, కోటశంకర్, పంజల జంగయ్య, వనపర్తి శ్రీకాంత్, కుమ్మరి రాజు, పొట్ట యాదమ్మ,సత్తయ్య, వెంకటయ్య ,పూలమ్మ, గంగమ్మ, యాదగిరి,ముత్యాలమ్మ,పొట్ట రమేష్ ,పల్లెపాటి ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని రావుల పెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లింగమూర్తి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావుల పెళ్లి గ్రామంలో ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ర్యాలీ నిర్వహించి క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ. బి వ్యాధి తుంపర్ల, గాలి ద్వారా ఒకరి నుండి ఒకరి మరొకరికి వ్యాప్తి చెందే వ్యాధి అని వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు వాడాలన్నారు. ఇది పూర్తిగా మందులతో నయమయ్యే జబ్బు టీ.బి అని తెలిపారు. వ్యాధి లక్షణాలు వారం పాటు ఎడతెరపి లేకుండా తెమడతో దగ్గు, సాయంత్రం వేళ జ్వరం, ఆకలి మందగించటం, బరువు కోల్పోవడం,ఆయాసం, ఛాతీలో మంట వీటిలో ఒకటి, రెండు లక్షణాలు ఉన్నట్లయితే ల్యాబ్ ద్వారా లేదా ఎక్స్‌రే ద్వారా పరీక్షలు చేయించి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు వాడాలని కోరారు. వ్యాధి బారిన పడిన వారు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలనీ, మందులు సక్రమంగా వాడాలని సూచించారు. భారత దేశం నుండి 2030వ సంవత్సరం వరకు టీబీని పూర్తిగా నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్, సూపర్ వైజర్ రసాల్బీ ఎమ్మెల్ హెచ్ పి లు,ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా మహిళలు వ్యవసా య పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు తెలిపారు. సోమవారం మండలానికి మంజూ రైన పనిముట్లకు వివరాలను వెల్ల డించారు.చేతితో లేదా బ్యాట రీ తో మందు కొట్టే పంపులు 5,పవ ర్ లేక తైవాన్ స్ప్రేయర్లు 5, రొటొ వెటర్లు 2, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ 1, ట్రాక్టర్ తో దున్నే పనిముట్లు కల్టివేటర్,డిస్క్ హ్యారో,నాగలి,దమ్ము చక్రాలు మొదలైనవి 4,మంజూరై నట్లు తెలిపారు.మహిళా రైతులు మాత్రమే వ్యవసాయ యాంత్రిక రణ పథకంలో అర్హులౌతారని చె ప్పారు,ఆశక్తి కలిగి మహిళలు50 శాతం సబ్సిడీ తో పని ముట్లు పొందడానికి మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసు కోవాలని కోరారు.మరిన్ని వివరా లకు ఎఓ కార్యాలయంలో సంప్ర దించాలన్నారు.

ప్రమాదాలు జరిగే స్థలాల పరిశీలన

నవ తెలంగాణ-గరిడేపల్లి

జాతీయ రహదారి 167 పై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల స్థలాలను గుర్తించి వాటి నివారణ చర్యలు చేపట్టడంపై అధ్యయనం చేస్తున్నట్లు జిల్లా రోడ్డు రవాణా అధికారి సురేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని అప్పనపేట స్టేజి, అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద నేషనల్ హైవే 167 ప్రధాన రహదారిపై తరచూ జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఆయన నేషనల్ హైవే ఏఈ నవీన్, ఎస్సై చలికంటి నరేష్ తో కలిసి సోమవారం ప్రమాదప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా, ప్రమాదాలకు దారి తీసే ప్రధాన కారణాలను వారు అధ్యయనం చేశారు. అధిక వేగం, అశ్రద్ధగా వాహనాలు నడపడం, రహదారి మలుపులు, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి అంశాలను వారు విశ్లేషించారు. అనంతరం, ప్రమాదాలు తగ్గించేందుకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. వాహనదారులకు అవగాహన కల్పించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రహదారి సరైనంగా కనిపించేలా లైటింగ్ ఏర్పాట్లు చేయడం, వేగ నియంత్రణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యల పై అధికారులు చర్చించారు. రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు ప్రమాదాలను నివారించేందుకు అధికారులకు ప్రజాప్రతినిధులు ప్రజలు నాయకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ చైర్మెన్‌గా హరిశంకర్

నవతెలంగాణ-ఆలేరుటౌను

తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీ) పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ చైర్మెన్‌గా సూదగాని హరిశంకర్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ బేగంపేట్‌లోని హోటల్ టూరిజం ప్లాజాలో జరిగిన బీసీ జేఏసీ కోర్ గ్రూప్ సమావేశంలో బీసీ నాయకులు ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని బీసీ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.సమావేశంలో పాల్గొన్న బీసీ నాయకులు, కులసంఘాల ప్రతినిధులు, మేధావులు, రచయితలు, విద్యార్థి, మహిళ, ఉపాధ్యాయ, ఉద్యోగ, ఆర్టీసీ, సింగరేణి వంటి వివిధ వర్గాల ప్రతినిధులు రాష్ట్రంలో బీసీల ఐక్యత కోసం కృషి చేయాలని నిర్ణయించారు.తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్‌కుమార్) మాట్లాడుతూ, న్యూస్ పేపర్‌లలో సగం పేజీ బీసీలది అయినప్పుడే రాజ్యాధికారం వస్తుందన్నారు.ఉద్యమకారుడు వి.ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ఉద్యమం బలోపేతమైంది. ఈ ఉద్యమానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, బీసీ మేధావుల ఆలోచనలను అందిస్తామని" తెలిపారు. ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, "రాబోయే రోజులు బీసీలవే. రాజకీయ ఉద్యమాన్ని కచ్చితంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క బీసీని కదిలించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీ ప్రొఫెసర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు జేఏసీ కార్యకలాపాలను విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వట్టెజానయ్య యాదవ్,సంగెం సూర్యారావు, ఓదేలుయాదవ్,అర్జున్, కొడెపాక కుమారస్వామి, ప్రొఫెసర్ బాగయ్య, ప్రొఫెసర్ శ్రీనివాస్, తెలంగాణ బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సమ్మయ్య, ప్రొఫెసర్ వెంకట రాజయ్య, జై హింద్‌గౌడ్, సయ్యద్‌రఫీ, చెన్నోజు రవికిరణ్, పర్వతం వెంకటేశ్వర్లు, డా.దేశగోని సాంబశివ గౌడ్,తిరుమని నాగరాజు,వేములవాడ మధన్ మోహనచారి, సుతారపు రంగన్న, బంధారపు నర్సయ్యగౌడ్, సిద్దగౌని సుదర్శన్, బడే సాబ్, మల్లికార్జున్, గోపి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా?

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. ప్రజా పాలనలో కార్మికులు నిరసనలు తెలుపుకునే స్వేచ్ఛని ఇచ్చామంటూనే ప్రభుత్వం కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను అక్రమంగా పోలీసులచే అరెస్టు చేయించడాన్ని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘంసీఐటీయూ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ఖండించారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా తలపెట్టారు. ఈ నేపథ్యంలో నల్లగొండ రూరల్ పోలీసులు ముందస్తుగా ఆయనను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులు ఎనిమిది నెలలుగా గుడ్ల బిల్లులు, నాలుగు నెలలుగా వేతనాలు, బిల్లులు రావడం లేదని నెత్తి నోరు బాదుకుంటున్న ప్రభుత్వం కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజులలో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చండూరు : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జేర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. సోమవారం ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ సందర్భంగా ప్రభుత్వం చండూరు మండలఆశ వర్కర్లను, సీఐటీయూ నాయకత్వాన్ని అరెస్టు చేసిన సందర్భంగా ఆయన అక్రమ అరెస్టులను ఖండించారు. నిర్బంధాలతో ఉద్యమాలను ఆపాలని చూస్తే మరింత ఉవ్వెత్తున లేస్తాయి అని ప్రభుత్వం గ్రహించాలి అన్నారు. అరెస్ట్ చేసిన వారిలో ఆ పార్టీనాయకులు జెర్రిపోతుల ధనంజయ, మోగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, బల్లెం వెంకన్న, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట పద్మ, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పది పరీక్షలు

నవతెలంగాణ-చిలుకూరు

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ గ్లోబల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు సోమవారం పకడిబందీగా నిర్వహిస్తున్నారు. ఇంగ్లీషు పరీక్ష కావడంతో విద్యార్థినీ విద్యార్థులను పకడ్బందీగా చెక్ చేస్తూ లోనికి పంపించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పోలీసులు నిర్వహిస్తున్నారు ఎలాంటి చిట్టీలకు గానిఅవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

నెమలి, దుప్పి మాంసం పట్టివేత



నవతెలంగాణ-వేములపల్లి

మండలంలో రహస్యంగా విక్రయిస్తున్న నెమలి, దుప్పి మాంసాన్ని పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన నిమ్మల రమేష్ ఆదివారం ఉదయం రెండు నెమళ్లు, దుప్పి, అడివి పంది మాంసాన్ని విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకుని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించి నిందితుడు పరారైనట్లు సమాచారం. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు.

విద్యార్థులు ఆందోళన చెందవద్దు



నవతెలంగాణ-మునగాల

పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఏలాంటి ఆందోళనకు గురి కావద్దని మునగాల తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు సూచించారు. సోమవారం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్‌తో కలసి పరీక్ష సమయానికి ముందు విద్యార్థులతో మాట్లాడారు. మరుగు దొడ్లు మంచినీటి వసతి ఎలా వుందని ప్రశ్నించారు. పరిక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా వుండేందుకు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ సిబ్బందికి సూచనలు చేశారు. మొత్తం 309మంది విద్యార్థులకుగాను 308 మంది విద్యార్థులు పరి క్షలకు హాజరైనట్లు మండల ఎంఇ ఓ పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్ఐ వెంట ఏఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి, సిబ్బంది వున్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించడంలో...
ప్రభుత్వ యంత్రాంగం విఫలం







- రామన్నపేట నుండి ఎన్నారం వరకు నూతన బీటీరోడ్డును వేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య
- రెండో రోజుకు చేరుకున్న సీపీఐ(ఎం) ప్రజాచైతన్య పాదయాత్ర

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామాల్లో నెలకుని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య విమర్శించారు. రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర రెండో రోజుకు చేరుకుంది. సోమవారం ఇస్కిల్ల, కక్కిరేణి, రంగ మ్మగూడెం, ఎన్నారం, కుంకుడుపాముల, తుర్కపల్లి గ్రామాల్లో పాదయాత్ర బృందం పర్యటించింది. ఈ పాదయాత్రలో ఎండిపోయిన పంట పొలాలను, ధ్వంసమైన రోడ్లను, అభివృద్ధి పనులు జరగకుండా దర్శనమిస్తున్న శిలాఫలకాలను పరిశీలించారు. గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పాదయాత్ర బృందానికి వివరిస్తూ వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కక్కిరేణి, ఎన్నారం, కుంకుడుపాముల, తుర్కపల్లి గ్రామాలలోని జరిగిన బహిరంగ సభలో పెంటయ్య



మాట్లాడుతూ గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయాయని, ప్రజా సమస్యల పట్ల పాలకుల నిర్లక్ష్యం దీనికి కారణమన్నారు. ఇస్కిళ్ల, కక్కిరేణి మధ్య బిటి రోడ్డును పరిశీలించి, ఏడేండ్ల కింద వేసిన బీటీ రోడ్డు మొత్తం ధ్వంసమై గుంతలమయంగా మారిందన్నారు.రోడ్డు సరిగ్గా లేక బస్సులు కనీసం ఆటోలు నడవలేని పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. బస్సుల రాకపోకలు లేనందున అనేక మంది పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, అయినా ఆవేదన వ్యక్తం చేశారు. కక్కిరేణి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నాసిరకంగా నిర్మించడంతో మెట్లు కూలిపోయి ప్రమాదంగా మారడంతో సిబ్బంది వాటర్ పెట్టడానికి భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆసిఫ్‌నహర్ కాల్వపై 2017లో రెండు కోట్లతో నిర్మించిన వంతెన పూర్తి అయినా ఇంకా ప్రజలకు ఉపయోగంలోకి రాకపోవడం బాధాకరమన్నారు. మంచినీటి సమస్యపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు, గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, బోడిగే రజిత, గొరిగే సోములు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, పాదయాత్ర సమన్వయకర్తలు వనం ఉపేందర్, కల్లూరి నగేష్, నీల అయిలయ్య, మెట్టు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు, పుట్టల ఉదయ్ కుమార్, పల్లె సత్యనారాయణ, జలపాల లక్ష్మణ్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్న గ్రామీణులు

పాదయాత్ర బృందం సభ్యులు వేముల సైదులు



పదేండ్లుగా గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారని సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర బృందం సభ్యులు వేముల సైదులు అన్నారు. ప్రజా చైతన్య పాదయాత్ర హలో భాగంగా వివిధ గ్రామాల్లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడం హామీలను మరిచిందన్నారు. పదేండుల్లఆ రేషన్ కార్డులు, రేషన్ కార్డుల లో సవరణలు, ఇండ్లు ఇండ్ల స్థలాలు, కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు అన్నారు. ఆరు గ్యారంటీలో ప్రధానమైన మహాలక్ష్మి పథకం కింద గృహిణులకు రూ.2500, ఉపాధి హామీ చట్టం అనుసంధానం చేస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాజీవ్ వికాసం కింద దరఖాస్తు తీసుకోమన్నారు బాగానే ఉంది.కానీ అనేకమందికి ఇప్పటికీ రేషన్ కార్డు లేకపోవడంతో దరఖాస్తులు ఎలా చేసుకోవాలని ప్రశ్నించారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలం దరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ గ్రామీణ ప్రజలు సమస్యలు విన్నవిస్తున్నారని తెలిపారు.

నష్టాల ఊబిలో మిర్చి రైతు



- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-పెద్దవూర

'ముందు పోతే గొయ్యి .. వెనక్కి వెళితే నుయ్యి' అన్నట్లు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏ పంట వేసుకున్నా నష్టాల ఊబిలో రైతులు కూరుకుపోతున్నారు. మిర్చి వేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. మిర్చికి ధరలేకపోవడంతో రైతులు మిర్చిని కల్లాల్లోనే పెట్టుకున్నారు. పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. నల్లగొండ జిల్లాలో దాదాపు 70 వేల ఎకరాలకు పైగా మిర్చి సాగు చేశారు. అందులో సాగర్ నియోజకవర్గంలో దాదాపు 21వేలు, పెద్దవూర లో 75,00 ఎకరాలకు పైగా మిర్చి పంటను సాగు చేశారు. గత ఏడాది కూడా మిర్చికి గిట్టుబాటు ధర లేకపోవడంతో ఏసీ కోల్డ్ స్టోరేజ్ లో మిర్చిని నిలువ చేసుకొని సరైన ధర కోసం ఎదురుచూస్తున్నారు. ఏసీ కోల్డ్ స్టోరేజ్ లో ఉన్న మిర్చిని ఈనాటి వరకు అమ్ముకోలేదు.ఈ ఏడాది కూడా అధిక దిగుబడి వచ్చినప్పటికీని గిట్టుబాటు ధర లేక ఇంకా రైతు కల్లాల్లోనే ఉంచుకున్నారు. మరికొందరు తక్కువ ధరకు అమ్ముకుని చేసిన అప్పులను తీర్చుకుంటున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరి దారుణంగా మారింది.మిర్చి సాగు చేసుకున్న గిట్టుబాటు ధర లేకపోవడం, ధర కల్పిస్తామని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ ధర లేక పోవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు.ఏ పంట సాగు చేసినా నష్టమే తప్ప లాభదాయకం ఎక్కడ కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్న ప్రభుత్వం మాత్రం రైతుకు ఒక నయా పైసా కూడా నష్టపరిహారం ఇవ్వలేదని ఆయా గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి మిర్చిని కొనుగోలు చేసి అప్పుల్లో కూరుకుపోయిన రైతులను కాపాడాల్సిన పరిస్థితి ఉందని రైతులు కోరుతున్నారు.

మిర్చికి ధర లేదు..

కత్తి వెంకట్ రెడ్డి మిర్చి రైతు కొత్త గూడెం పెద్దవూర మండలం

ఆరు ఎకరాలు మిర్చిని సాగు చేసుకున్న ధర పూర్తిగా పడిపోయింది. ఏసీ కోల్డ్ స్టోరేజీల్లో మిర్చిని గత రెండేళ్లుగా భద్రపరుచు కుంటూనే వస్తున్నాం. ఏ పంట వేసుకున్న రైతు మాత్రమే నష్టపోతున్నాడు. కనీస ధర కేటాయించి ప్రభుత్వమే కొంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. కొన్నేళ్లుగా నష్టపోతున్న రైతులకు నయా పైసా నష్టపరిహారం నేటికీ ఇవ్వలేదు.

ఎకరాకు లక్షకు పైగా నష్టపోయాం : కత్తి కోటిరెడ్డి మిర్చి రైతు బట్టుగూడెం

ఐదెకరాల్లో మిర్చిని సాగు చేసిన సరైన ధర లేకపోవడంతో ఎకరాకు లక్ష రూపాయలు వరకు నష్టం వాటిల్లింది. గత ఏడాది భాగానే ఉంది. ఈ ఏడాది మిర్చి ధర అసలే లేదు. క్వింటా మిర్చి 12 వేలకు బ్రోకర్లు అడుగుతుండటంతో ఒకవైపు అమ్ముకోలేక, మరోవైపు ఏసీ కోల్డ్ స్టోర్ లో పెట్టుకోవడానికి డబ్బులు లేక అప్పుల్లోనే మిగిలిపోయాం. రాజకీయ నాయకులు సైతం రైతులను పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధర కల్పించి మిర్చి రైతును ఆదుకోవాలని కోరుతున్నాం.

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-తుర్కపల్లి

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో తుర్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు గత ఐదు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచి కార్మికులందర్ని పర్మినెంట్ చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని జీవో నెంబర్ 51ను సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.పాత కేటగిర్లన్నింటినీ కొనసాగించాలని ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని పంచాయతీల అవసరాల ప్రతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. మరణించిన కార్మికులకు దహనసంస్కారాలకు రూ. 20వేలివ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ తూటి వెంకటేశం గ్రామపంచాయతీ కార్మిక నాయకులు ధనావత్ మల్లేష్ బూసి శేఖర్ కృష్ణ,లక్ష్మీనరసయ్య, సిహెచ్.కృష్ణ, నల్లకరుణాకర్, మాలోతు బాచ్యానాయక్, తూటి గణేష్, కోట లావణ్య, గడ్డమీది లక్ష్మి, సుగుణమ్మ, మల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఇద్దరి హత్య కేసులో నిందితునికి పదేండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



క్షణికావేశంలో ఇద్దరినీ హత్య చేసిన కేసులో నిందితునికి పదేండ్ల జైలు శిక్ష, రూ.20వేల జరిమానాను కోర్టు విధించినట్లు సోమవారం భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 05.10.2023 భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన గుంటి బస్వయ్య తన ఇంటి ముందు గల గొర్రెలదొడ్డిలో గొర్రెలను విడవడానికి వెళ్తున్నాడు. వారి ఇంటి పక్కనే ఉండే నిందితుడు రాసాల రాజమల్లు ఏరాజమల్లయ్య ఎదురుగా వచ్చి గొర్రెలను ఎన్ని సార్లు నా ఇంటి ముందు నుండి తీసుకొని పోవద్దని చెప్పిన వినకుండా ఉంటావా అని బస్వయ్యతో గొడవ పెట్టుకున్నాడు. అక్కడే ఉన్న ఒక పారతో బస్వయ్య తల మీద బలంగా కొట్టాడు. అడ్డు వచ్చిన బస్వయ్య భార్య తిరుపతమ్మ తల మీద కూడా కొట్టాడు. బస్వయ్య అక్కడికక్కడే చనిపోగా, తిరుపతమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేదీ 13.10.2023న మరణించింది. బస్వయ్య అల్లుడు గంగనమోని శ్రీను పిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేసి అప్పటి సీఐ బి.సత్యనారాయణ నిందితుడుని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపారు. భువనగిరి జిల్లా న్యాయమూర్తి జయరాజు తుది తీర్పును ఇచ్చారు. నిందితుడికి పదేండ్ల జైలు శిక్ష, 20 వేల జరిమానాను విధించినట్లు తెలిపారు. ఈ కేసు తీర్పునకు కృషి చేసిన పీపీ శ్రీనివాస్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ పి.నాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ ఎస్.నారాయణరెడ్డి, లైజన్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు, ఎస్‌హెచ్ఓ వి. సంతోష్‌కుమార్‌ను రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు అభినందించారు.

సీసీ కెమెరాలు బహూకరణ



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

సీసీ కెమెరాలు త్రినేత్రం లాగా పనిచేస్తాయని పాఠశాలలో సీసీ కెమెరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై బి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలకు నాలుగు సీసీ కెమెరాలు ఇవ్వగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ వాటిని ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల కొందరు అసాంఘిక కార్యక్రమాలకు పాఠశాలలను వాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్, పూర్వ విద్యార్థులు చిత్తలూరు వెంకన్న, దాసరి మనసూరు, చల్లా శ్రీనివాసరెడ్డి, గునిగంటి అంజయ్య, బట్టుపల్లి వెంకన్న, కిరణ్ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

పేదలకు ఆత్మీయ భరోసా అందించాలి



నవతెలంగాణ-మునగాల

భూమి లేని పేదలకు ఉపాధి హామి చట్టం పనులతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా అన్నారు. పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగన్నాథపురంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల సమస్యలను అడిగి తెలుసుని మాట్లాడారు. రిక్షా కార్మికులకు ఆటో కార్మికులకు కూడా ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అర్హు లైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని రైతు భరోసా నిధులను విడుదల చేయాలని సూచించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.ఎస్ ఆర్ ఎస్ కాలు వ ద్వారా నీళ్లు రాక ఎండిపోయి న వరి పంటకు 30వేల నష్టపరి హారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల26న జిల్లా కలెక్టర్ కా ర్యాలయం ముందు నిర్వహించే ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వీరబో యిన వెంకన్నసింగల్ విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం, పార్టీ శాఖ కార్యదర్శి భూతం వెంకన్న, మహి ళా సంఘం జిల్లా కమిటీ సభ్యురా లు షేక్ ఖాజాబీ, డివైఎఫ్ఐ నాయ కులు షేక్ ఖాదర్ గ్రామ మహిళా సభ్యురాలు దొడ్డి సుభద్ర, బెల్లం శ్రీదేవి, కోడి మల్లమ్మ, పాల్గొన్నారు.

26న ధర్నాను విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూరు

గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన పేరుతో ప్రజాసంస్థలను విస్మరించి పాలిస్తున్న పాలకులు గ్రామాలలో స్పెషల్ అధికారుల పాలనతో గ్రామాలలో ఎక్కడి సమస్యలు ఎక్కడ ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీల పదవి కాలం ముగిసి సంవత్సరం గడుస్తున్న గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో గ్రామ కార్యదర్శిలు కనీస వసతులను ఏర్పాటు చేయకపోవడంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. గ్రామాలలో సంవత్సరాల తరబడి రేషన్ కార్డ్, పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్ కోసం పథకం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు మండలంలోని ప్రతి గ్రామం నుండి వందలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, కకునూరి నగేష్, టేకుమట్ల కృష్ణ, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మెన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన బీసీ ఫెడరేషన్ కులాల సమితి ముద్దుబిడ్డ ఎల్సోజు చామంతి నరేష్‌ను తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్సోజు నవీన్ కుమార్‌లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కులాలలో అత్యంత వెనుకబడిన కులాలను ప్రత్యేకంగా గుర్తించి పదవులను ఇవ్వడం చాలా సంతోషక రమన్నారు. ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, డైరెక్టర్లు రాపాక సోమేష్, గాదరబోయిన ఉప్పలయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ బీసీ సంఘం నాయకులు ఎల్సోజు ఉప్పలయ్య, అనంతుల శ్రీనివాసు, దొంతరబోయిన యాదగిరి, కటకం ఉపేందర్, కంబాల రాములు, కొత్తగట్టు యాకయ్య కాలిరామ్ పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రజాసమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ హామీలను వెంటనే అమలు జరపాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 26న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెం అమరవీరుల భవనంలో రేఖ తిరుపతి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చి 15 మాసాలు పూర్తవుతున్న నేటికీ ఏ ఒక్క హామీ అమలు జరగలేదని ఆయన విమర్శించారు జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా సర్వే చేసి సమస్యల పైన స్థానిక తహసీల్దార్‌లకి సమస్యలు విన్నవించినా కనీసం పరిష్కరాలు చెప్పలేదని వారన్నారు. సమస్యల సాధన కోసం మార్చి 26న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వేలాదిగా ప్రజలు దరఖాస్తులతో రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యల సాధన కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడిలో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులకు కోరుట్ల శీను. వీరాంజనేయులు సంపత్ పిచ్చయ్య కేశ గాని భద్రయ్య వీరబోయిన సైదులు ఎస్ కె లతీఫ్ బాబు పాల్గొన్నారు.

యలమంచమ్మతల్లికి యాదవుల మొక్కులు

నవతెలంగాణ-మోతె



యలమంచమ్మ తల్లి మమ్మల్ని చల్లగా చూడమ్మా అని మండల పరిధిలోని నామవరం యాదవ కులస్తులు ఆ దేవతకు మొ క్కులు చెల్లించుకున్నారు. బేరీల మోతలతో ప్రభ బండ్లతో నృత్యాలు చేస్తూ కొత్త గంపల పైన బంతిపూలతో అమర్చి అమ్మవారికి బోనాలు చెల్లిస్తారు. ఈ కార్యక్రమంలో కొమ్ము మల్లయ్య హైదరాబాద్ ఖమ్మం కార్పొరేటర్లు దొడ్డ నగేష్ ధనియాల రాధమ్మ చెవుల శ్రీనివాస్ లక్ష్మారెడ్డి మాజీ సర్పంచి తండు యాదమ్మ మల్చారు కొమ్ము శ్రీశైలం వీరబోయిన లింగయ్య శ్రీను మేకల ముత్తయ్య కాసిం భక్తులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీకి జర్నలిస్టుల సన్మానం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సి గా ఎన్నికై సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన కేతవత్ శంకర్ నాయక్ ను మిర్యాలగూడ జర్నలిస్టు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం నాయకులు ఖాజా హమీదొద్దిన్, యండి అస్లాం లు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఎంఎల్సిగా ఎన్నిక కావడం హర్షనీయమని తెలిపారు.శంకర్ నాయక్ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని సూచించారు.శంకర్ నాయక్ ఎంఎల్సిగా ఎంపిక కావడంతో మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటుందని తెలిపారు.కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు యాదగిరి, మంద సైదులు,అశోక్,రమేష్ బాబు,రాజారాం,వెంకట్, కె. నాగయ్య తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని కోరుతూ సోమవారం తాహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ బక్క శ్రీనివాసులు కు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న ఏ ఒక్క హామీ అమలు కాలేదని మండిపడ్డారు.ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న నేటికి పెన్షన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు కాలేదని,రైతు భరోసా రుణమాఫీ ఇంకా పూర్తిస్థాయిలో జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని సీలింగ్, బంజారా భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. యాసంగిలో భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోతున్నాయని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎండిన పంటలకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, దామెర లక్ష్మీ, ఏరుకొండ రాఘవేంద్ర, సిద్ధగోని మహేష్,పగిళ్ల మల్లేష్ పాల్గొన్నారు.

అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమిన్ ఆధ్వర్యంలో వస్త్రాల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమిన్ కమిటీ ఆధ్వర్యంలో పేద ముస్లిం లకు రంజాన్ మాసం పురస్కరించుకొని మహిళలకు వస్త్రాలను పంపిణీ చేశారు. సోమవారం స్థానిక అర్బన్‌కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎంజే.రహీం మాట్లాడారు.రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇక్బాల్ చౌదరి, ఎండి.షరీఫ్, అమీన్ మైమన్, హమీద్‌పాషా, నేహాల్. హాఫిజ్ పాల్గొన్నారు.

28న ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఈనెల 28న భువనగిరి నియోజకవర్గంలో ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నట్లు భువనగిరి ఆర్డీఓ అమరేందర్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ముస్లిం సోదరులతో వైఎస్ఆర్‌గార్డెన్‌లో రంజాన్ పండుగ ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.ముస్లిం సోదరులతో పాటు ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

రమేశ్ కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి మిత్రులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్యామల రమేష్ సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తూ, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో పడుతున్న విషయం తెలుసుకున్న శ్యామల రమేష్‌తో 2005-06 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న మిత్రులు రూ.56,500 నగదు ఆర్థికసాయాన్ని అంద జేయడంతో పాటు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేష్, శేఖర్,శ్రీశైలం, సతీష్,వెంకటేష్,మహేష్,వెంకటేష్,రవీందర్‌రెడ్డి, ఆంజ నేయులు, నరేష్,మహేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి పై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి

నవభారత్ యూత్ అసోసియేషన్ నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా భువనగిరి ప్రభుత్వ ఏరియాహాస్పిటల్‌లో టీబీ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో కిరణ్ గారు మాట్లాడుతూ టీబీ వ్యాధి సోకిన వాళ్ళు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవాళ్లు టీబీ పరీక్ష చేయించుకోవాలి వ్యాధి నిర్ధారణ అయినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇస్తున్న మందులతో పాటు ప్రతినెల రూ.వెయ్యి ప్రభుత్వం అందిస్తుందన్నారు.మందులతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వ్యాధి విముక్తులు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ కిరణ్ గారు, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, టీబీ సూపర్వైజర్ గిరి, డ్యూటీ డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది, యూత్ సభ్యులు అనిల్, శివ పాల్గొన్నారు.

కొల్లూరులో భగత్‌సింగ్ 94వ వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో భగత్‌సింగ్ 94 వర్ధంతిని పురస్కరించుకుని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి కనకయ్య, తెడ్డు ఆంజనేయులు ,గిరిబోయిన స్వామి, దారఓదయ, నిర్మల,నర్సమ్మ,ఎల్లమ్మ, చంద్రయ్య,నరసయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథి హాజరై ముస్లిం సోదరులతో కలిసి సహాపంక్తి భోజనాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి కాలే యాదయ్య, తహసీల్దార్ అంజిరెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, కే వెంకటేశ్వరరాజు, ఎంఎ ఎజాజ్, ఎండి జైనువుద్దీన్, సాదర్ అజ్మత్, ఎండి సలీం, ఎండి.రఫీ, మహమూద్, బద్రుద్దీన్, మహ్మద్‌గౌస్, ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ అసమర్థత పాలనతో ఎండిపోతున్న పంటలు'

నవతెలంగాణ-చిలుకూరు

బీఆర్ఎస్ పదేండ్ల అసమర్థత పాలనతోనే నేడు రైతుల పంటలు ఎండిపోతున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కోదాడ మిర్యాలగూడ జాతీయ రహదారిపై మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేటీఆర్ సూర్యాపేట పర్యటనలో పౌరసరఫరాల శాఖ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురాహంకారమేనన్నారు. బీఆర్ఎస్ 10ఏండ్ల పరిపాలనలో కాళేశ్వరం నిర్మాణం చేసి పట్టుమని పది సంవత్సరాలు కూడా ఉండకపోవడం వల్లనే నేడు రైతుల వరి పంటలు ఎండిపోతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి బొలిశెట్టి నాగేంద్రబాబు ఎస్ కే సొందుమియా గంగిరెడ్డి నాగిరెడ్డి ఎడవెల్లి పుల్లారావు కొల్లు నాగయ్య గన్న అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి



మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పి) ఉద్యోగులు ఎదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఏఐటీయూసీ అనుబంధం) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ ఎం.మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి పూలమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచడం అన్యాయమన్నారు.ఎంఎల్ హెచ్‌పి ఉద్యోగులకు కనీస వేతనం రూ.44వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ. 29 వేల జీతం మాత్రమే చెల్లిస్తూ అధిక పనిభారాన్ని వారిపై మోపుతూ అన్ని స్థాయిలో పనులు వారితో చేయించుకోవడం అన్యాయమన్నారు.6 నెలలు వేతనంతో కూడిన ప్రసుతి సెలవులు ఇవ్వాలన్నారు. పనిభారాన్ని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.స్పందించిన డిఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు బి.విజయ, ఉపాధ్యక్షురాలు చైతన్య, లావణ్య, ప్రధాన కార్యదర్శి ఎం.జోత్స్న, సహాయకార్యదర్శి అనూష, అన్నపూర్ణ, కోశాధికారిగా జ్యోతి పాల్గొన్నారు.



నేడు మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోటకొండూరు

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని రేపు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు కొల్లూరి ఆంజనేయులు కోరారు.ఈవిషయమై సోమవారం ఎంఈఓ చంద్రశేఖర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ పనులు చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు 44 రోజులు సమ్మె చేస్తే సమ్మె శిబిరం వద్దకు వచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు తక్షణమే పరిష్కరించి కనీస వేతనం పెంచుతామని హామీ ఇచ్చింది కానీ నేటికీ అమలు కాలేదని విమర్శించారు. ఒకవైపు మల్టీపర్పస్ వర్కర్ పేరుతో బలిదానాలు మరోవైపు 9 నెలలుగా జీతాలు రాక ఆత్మహత్యలు చేసుకుం టున్నార న్నారు. ఇంకా ఎంతకాలం ఎంతమంది ప్రభుత్వ విధానాలకు బలికావాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ట్రెజరీలలో నిలిచిన ఆరుఏడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోసంగి పరమేశ్వర్,బోగారం వీరస్వామి, బుగ్గ శ్రీశైలం, మారబోయిన అశోక్, కందుల సుదర్శన్, సర్వయ్య, కాసగల రవి, బోట్ల గణేష్, భువనగిరి వెంకటేష్, వంగపల్లి బాబు, బొట్లఅరుణ, బొట్ల మైసయ్య, దయాకర్, వేల్పులనరసింహయ్య పాల్గొన్నారు.

జెఎంజె పాఠశాలలో యువజన క్రీడలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లా యువజన నెహ్రూ కేంద్రం, ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జెఎంజె పాఠశాలలో రెండు రోజులపాటు క్రీడా పోటీలు నిర్వహించారు. ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు మంద సోమరాజు క్రీడలు ప్రారంభించారు. వాలీబాల్, కబ్బడి పోటీలలో 18 గ్రామాలు పాల్గొన్నారు. వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి శారాజీపేట, ద్వితీయ బహుమతి ఫ్రెండ్స్ క్లబ్ ఆలేర జూనియర్ కబడ్డీ ప్రథమ బహుమతి జేఎంజె, ద్వితీయ బహుమతి సెంట్ ఎలిజబెత్ భువనగిరి విద్యార్థులు గెలుపొందారు. సోమవారం రెండవ రోజు చెస్ క్యారం ఇండోర్ గేమ్స్ ఫ్రెండ్స్ క్లబ్ లో నిర్వహించారు.ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

భూఆక్రమణదారునిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

2008 సంవత్సరంలో కొనుగోలు చేసిన ప్లాట్లను గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేసి, ఆ భూమిని విక్రయించాలని చూస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బాధితులు కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ భువనగిరి మండలంలోని బస్వాపూర్ విలేజ్ లోని సర్వే నంబర్ 46, 46ఈ ఈ, 46/ఎ, 46/ఈ, 47 , 48, 49, 50, 51, 52, 379 లోని 67 ఎకరాల వ్యవసాయ భూమిని బండారు జనార్ధన్ అనే వ్యక్తి (ఎస్ ఎల్ ఎన్ ఎస్ రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్) సైన్స్ ఎస్ఎల్ఎన్ఎస్ రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ పేరు మీదగా కొనుగోలు చేసి, 2008లో ఆ భూమిని ప్లాట్స్ గా విభజించి అందరికీ రిజిస్ట్రేషన్ ద్వారా అమ్మడం తో కొనుగోలు చేశారన్నారు. కాగా ప్రస్తుతం అదే భూమిని ఇప్పుడు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసి మాకు ప్లాట్లుగా చేసి ఇచ్చిన హద్దులను అన్నింటిని తీసివేసి గవర్నమెంట్ ద్వారా వచ్చే ప్రతి ఒక్క స్కీములు, రైతుబంధు లాంటివి వాళ్లే తీసుకుంటున్నారన్నారు.తిరిగి ఆ భూమిని ఇతరులకు విక్రయించడానికి చూస్తున్నారని ఆరోపించారు.

నాటక ప్రదర్శనలో మొదటి బహుమతి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మార్చి 21, 22, 23 తేదీలలో మధిర సీతారామాంజనేయ కళాపరిషత్‌వారు నిర్వహించిన 2 తెలుగు రాష్ట్రాల స్థాయి ఏకపాత్రాభినయం, ఏకాంకిక పద్య నాటకం సీన్లలో మండలం లోని నెమ్మికల్ గ్రామానికి చెందిన జ్యోతి యువజన నాట్య కళామండలి కళాకారులు, శ్రీ బాసంపల్లి యాదగిరి వారి కుమారులు జగదీష్ మనోహర్‌లు ప్రదర్శించిన శ్రీకృష్ణరాయబారంలోని పడక శీను నాటకానికి రెండు రాష్ట్రాల స్థాయిలో మొదటి బహుమతి పొందడం జరిగినది. ఈ సందర్భంగా జ్యోతి యువజన నాట్య కళా మండలి గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ యాదగిరి మాట్లాడారు.ఈ సమావేశంలో జ్యోతి యువజన నాట్య కళా మండలి అధ్యక్షులు వేల్పుల వెంకన్న, కార్యదర్శి ఏలే నారాయణ, గౌరవ సభ్యులు పందిరి కృష్ణారెడ్డి, ఎడవెల్లి చిన్న ముత్తయ్య, పేరం బాలస్వామి, మాజీ సర్పంచ్ గంపల సతీష్ ,అద్దంకి ఆశీర్వాదం, జలగం ముత్తయ్య, గంపల నగేష్ ఉన్నారు.

సాగర్ ఆస్పత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జున సాగర్‌లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిని సోమవారం కాయకల్ప బృందం సందర్శించి పరిశీలించింది. తెలంగాణ రాష్ట్రం లోని వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న జిల్లా, ఏరియా ఆసుపత్రులను ఈ బృందం ప్రతిఏటా సందర్శించి పరిశీలిస్తుంది. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను, పరిశుభ్రతను, ఆసుపత్రి నిర్వహణను, పరిసరాల పర్యావరణాన్ని, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించి నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందజేస్తారు. ఉత్తమమైన, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రులను ఎన్నిక చేసి ప్రోత్సాహక అవార్డులను అందజేస్తారు. రాష్ట్రం నుండి ఎన్నికైన తర్వాత జాతీయ స్థాయిలో ఎన్నికకు పంపడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ఆసుపత్రిగా ఎన్నికైన ఆసుపత్రికి ప్రథమ అవార్డు అందజేయడం జరుగుతుంది.. దీనిలో భాగంగా సోమవారం నాడు తెలంగాణ రాష్ట్రంలోని వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒక బృందం సాగర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. తమ పరిశీలన నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందించనున్నారు. వీరితో పాటు స్థానిక కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హరికృష్ణ, ఇతర వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రామాలభివృద్ధి అస్తవ్యస్తం: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వేములపల్లి

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల భివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజా పోరుబాటలో భాగంగా మండలంలోని బుగ్గ బావి గూడెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన వీధులలో డ్రైనేజీ సమస్య వల్ల మురుగు నీరు రోడ్డుపై పారుతుందన్నారు. దీంతో విషజ్వరాలు ప్రబలి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. డెంగ్యూ,మలేరియా వంటి రోగాల బారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని, రుణమాఫీ కానీ రైతులకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి, వడ్డగాని సైదులు, రెమడాల భిక్షం, శీలం పద్మ, అనిరెడ్డి మాధవి,పెంటమళ్ళ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

పది పేపర్ లీకేజీలో వీరేశంను ఆపాదించడం తగదు

నవతెలంగాణ -నకిరేకల్

పది తెలుగు ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పేరును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అపాదించడం తగదని మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మునిసిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. పది పరీక్ష పత్రం లీకేజీ కి కారకులైన వారిని పోలీస్ అధికారులు కాలయాపన లేకుండా పకడ్బందీగా గుర్తించి చర్యలు తీసుకున్న విషయాన్ని చిరుమర్తి మర్చిపోవడం శోచనీయమన్నారు. లీకేజ్ కి, అధికార పార్టీ కాంగ్రెస్ కు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నాయకులు లింగాల వెంకన్న, గాధగోని కొండయ్య, గాజుల సుకన్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల లైసెన్స్ రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ -నకిరేకల్

పట్టణంలోని మీసేవ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సరైన సేవలు అందించని మీసేవ కేంద్రాల లైసెన్సు రద్దు చేసి నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ ఎస్ కే జమీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మీసేవ కేంద్రాలలో అధిక చార్జీల వసూలును అరికట్టాలని, అధిక రుషులు తీసుకున్న వారిపై చట్టనిత చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పలస శ్రీనివాస్ గౌడ్, యాతాకుల అంజయ్య, చెట్టుపల్లి కాన్సిరాం, ఒంటెపాక జమదగ్ని, సైదులు, అంజయ్య, వేణు, నాగరాజు, రవి పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి చింతపల్లి బయన్న కోరారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డు, పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతులకు సాగునీరు పలు సమస్యల పైన ధర్నా నిర్వహిస్తున్నట్టు చెప్పారు.ఈ ధర్నాకు కార్మికులు కర్షకులు, రైతులు ,వ్యవసాయ కూలీలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు, కొప్పు శ్రవణ్,దండు రవి, ఆమనగంటి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ వర్ధంతి

నవతెలంగాణ-చిట్యాల

చిన్న వయసులోనే బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన ధైర్యవంతులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ లు అన్నారు.చిట్యాల మండలం వెలిమినేడు, ఉరుమడ్ల గ్రామాలలో ఆదివారం రాత్రి భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సిపిఎం,డివైయప్ఐ, యస్ యప్ ఐ ల ఆధ్వర్యంలో ర్యాలీ,సభలు నిర్వహించారు. భగతసింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తిలు వెలిగించి,జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా,నెలికంటి నర్సింహా, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య, అరూరి శంభయ్య , నర్సింహా పాల్గొన్నారు.

ఇమ్మడి శ్రవణ్‌కు నివాళులు

నవతెలంగాణ- చిట్యాల

బాల్య స్నేహితుడు ఇమ్మడి శ్రవణ్ కుమార్ (50) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, మాజీ యం పి టి సి మెంబర్ గుండెబోయిన సైదులు లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.చిట్యాల లో సోమవారం నాడు శ్రవణ్ కుమార్ మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.శ్రవణ్ కుమార్ కు బార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, జంపాల వెంకన్న, ప్రొద్దుటూరు రాజా శంకర్, కెనాల్ శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మి గట్టు మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలి

నవతెలంగాణ -చింతపల్లి

ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మి గట్టు మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.చింతపల్లి శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా రవీంద్ర కుమార్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జయిని విద్య సాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,వాంకుడావత్ బాల్ సింగ్,యం.డి ఖాలేద్,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి, వింజమూరి అరుణ్ కుమార్, వింజమూరి లక్ష్మయ్య,పూజారి గండికోట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ..

నవతెలంగాణ- మునుగోడు

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని చండూరు రోడ్ గల సత్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం మునుగోడు మండల 11 మహాసభ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలు అయన



మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు.ఈ మహాసభ లో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు చాపల శ్రీను మండల కార్యదర్శి దుబ్బ వెంకన్న, కార్యదర్శి బెల్లం శివయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఈధ యాదయ్య, పందుల పెద నరసింహ, మేకల కృష్ణయ్య ఇదే రాములు జీడిమడ శీను పందుల మార య్య ఏరుకొండ నాగేష్ యాసరాని ఎంకన్న, దొమ్మాటి గిరి , భీమనపల్లి స్వామి ,బండారి శంకర్ మాలాద్రి , చిన్న నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

హెర్నియా ఆస్తమా తో వ్యక్తి మృతి

నవతెలంగాణ -నిడమనూరు

మిర్యాలగూడ కు చెందిన చెందిన షేక్ సలాం మస్తాన్(50) సంవత్సరాలు అనే వ్యక్తి గతంలో మిర్యాలగూడ మున్సిపాలిటీ లో ఔట్సోర్సింగ్ జాబ్ చేసి మానేసినాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం లో మధ్యవర్తిగా ఉంటూ పొలాలు భూములు అమ్మి పెడుతూ ఉండేవాడు. తను కొద్ది రోజులుగా హెర్నియా, ఆస్తమా వ్యాదులతో ఇబ్బంది పడుతూ ఉండేవాడు.మండలం లోని నందికొండ వారి గూడెం గ్రామ శివారులో గల కంభంపాటి వెంక రెడ్డి బత్తాయి తోట అమ్మకానుకున్న విషయం తెలిసి ఆదివారం నాడు తోట కాడికి తన పల్సర్ బైక్ తో వచ్చి తోట గురించి ఎంక్వయిరీ చేసినాడు. అదే రోజు తనకు సాయంత్రం తనకు ఉన్న హెర్నియా, ఆస్తమా వల్ల వచ్చిన ఆయాసం ఇబ్బంది పడుతూ చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో తాను కంభంపాటి వెంక రెడ్డి బత్తాయి తోట ముందర గల బాటలో మరణించినాడు. సోమవారం తెల్లవారుజామున చుట్టుపక్కల రైతులు గమనించి తన కుటుంబ సభ్యులకి సమాచారం అందించారు.మృతుడి కొడుకు షేక్ సోఫియాన్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ గోపాల్ రావు తెలిపారు.

రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పెంచాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల గడువును పెంచాలని అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముఫ్తి మహమ్మద్ ఉమర్ డిమాండ్ చేశారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి పొందేందుకు లక్ష నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించేందుకు ప్రభుత్వం దరఖాస్తులకు ఆహ్వానించిందని తెలిపారు అట్టి దరఖాస్తులకు గడువు ఏప్రిల్ 5వ తేదీన నిర్ణయించారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు రుణాలు అందిస్తామని దరఖాస్తుల స్వీకరించిందని ఎంతో మంది నిరుద్యోగులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని చివరికి రుణాలు అందలేదన్నారు. వారి దరఖాస్తులన్నీ ఆన్లైన్లోనే ఉండిపోయాయని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణాలకు దరఖాస్తు చేసుకున్నందుకు వెళితే గత ప్రభుత్వంలో లబ్ధి జరిగినట్లు, ఆన్లైన్లో దరఖాస్తు ఉందని ఆన్లైన్లో చూపిస్తుందని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే ఆప్షన్ లేకపోవడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు పైగా రంజాన్ మాసం కొనసాగుతున్న వల్ల దరఖాస్తు అవసరమైన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కోసం కనీసం పది రోజులు సమయం పడుతుందని తెలిపారు గతంలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవాలని లేకపోతే తిరిగి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే విధంగా ఆప్షన్ ఇవ్వాలని కోరారు. దరఖాస్తుల గడువు కూడా ఏప్రిల్ చివరి వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు అలా చేసినట్లయితే చాలామంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఇమ్మడి శ్రవణ్ కుటుంబానికి అండగా ఉంటాం

- రెండు లక్షల ఆర్థిక సాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి శ్రవణ్ కుమార్ అనారోగ్య కారణాలతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆదివారం సాయంత్రం మరణించగా,సోమవారం ఆయన పార్థివ దేహాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశ%శీ% తో కలిసి చిట్యాల లో ఆయన నివాసంలో సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.పరామర్శించిన వారిలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోగల దేవదాసు పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ మాజీ కౌన్సిలర్ రెమడాల లింగస్వామి, పార్టీ నాయకులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, జంపాల వెంకన్న ,జిట్ట స్వామి, మధు, ఇబ్రహీం, జావిద్, మల్లేష్, పాల శివ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-వేములపల్లి

ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌ను మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలలు, శాలువులతో సత్కరించారు. ఎన్నిక పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి ఎంపీటీసీ పల్ల వీరయ్య, సోమమ్మ ,సత్తిరెడ్డి ,వెంకటరెడ్డి, వినోద్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ సెక్రెటరీ మల్లు గౌతమ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానికఈదుల్ గూడ చౌరస్తా సుందరయ్య విగ్రహం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లా 94 వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలన్నారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో నూనూగు మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడారని తెలిపారు. నేటి యువత భగత్ సింగ్ కోరుకున్న ఆశయాలు సాధించకుండా చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా భగత్ సింగ్ కోరుకున్నటువంటి స్వేచ్ఛ సమానత్వం విద్యా ఉపాధి కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు.విథ్యార్థి,యువజన వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న వారిపై దేశ వ్యతిరేకులను దేశద్రోహులంటూ ముద్రిస్తున్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో గాడ్సే వారసత్వంగా ఉన్న బిజెపి నాయకులు దేశభక్తులు కాదన్నారు భగత్ సింగ్ వారసులైన మేము నిజమైన దేశభక్తులు అన్నారు ఈ దేశంలో మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ లబ్ధి పొందుతున్న వారిపై నిరంతరం విద్యార్థి యువజనలు అధ్యయనం చేస్తూ ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ డివైఎఫ్ఐ టౌన్ నాయకులు భిక్షం ఈదులగూడెం పార్టీ సెక్రెటరీ గాయం వెంకటరమణారెడ్డి గాయం వీరారెడ్డి అరుణ కరీమున్నీసా పాపారావు అంతటి రాములు ట్రాన్స్పోర్ట్ డిసిఏ అధ్యక్షులు జోసెఫ్ పాల్గొన్నారు.

బకాయిలు వసూలు చేయాలి

నవతెలంగాణ - మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్టీఆర్ పురపాలక దుకాణ సముదాయాల ఆస్తి పన్ను, అద్దె బకాయిలు వసూలు చేయాలని, మొదటి అంత సు దుకాణాలు వేలం వేసి నిరుద్యోగులకు అప్పగించాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. స్థానికంగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ప్రైవేటు నివాసాల ఆస్తి పనుల విషయంలో పురపాలక అధికారులు శ్రద్ధ చూపిస్తున్నారని పురపాలిక కు చెందిన దుకాణాల ఆస్తి పన్ను కోట్లల్లో బకాయిలు ఉందని, వీటిని వసూలు చేయకపోవడం సరికాదన్నారు. పదేళ్ల క్రితం నిర్మాణం పూర్తి అయిన దుకాణ సముదాయం మొదటి అంతస్తు 99 దుకాణాలను అద్దెకివ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో కోట్లలో పురపాలక ఆదాయం నష్టపోతుందన్నారు. ప్రస్తుతం కలెక్టర్ స్థాయి అధికారులు ఇన్చార్జర్ గా ఉన్నందున వెంటనే నిర్ణయం తీసుకొని మొదటి అంతస్తు దుకాణాలు అద్దెలకు ఇవ్వాలన్నారు. పురపాలక దుకాణం పాత దుకాణాలను వేలం నిర్వహించి ఆదాయం సమకూర్చుకోవాలి అన్నారు. ఆయన వెంట పోతుగంటి కాశి, శ్రీనివాస్, రాజేష్ తదితరులు ఉన్నారు.

ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా యస్.పిశరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకి ఏర్పాటు చేసిన అభినందన సభ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయాలని అన్నారు. కేసు తుది దశలో సాక్ష్యులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలో ఒక్కరికీ ఉరిశిక్ష పడగా 17 మందికి జీవిత ఖైదు విధించడం అభినందనీయం అని అన్నారు.ఈ సందర్భంగా నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్ లకు మరియు కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా యస్.పి గారు అభినందించి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి, అఖిల, వెంకటేశ్వర్లు, జవహర్ లాల్, రంజిత్ కుమార్, డిసిఆర్బి



సిఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి



నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

పండించిన ధాన్యం విక్రయించుకోవడానికి మిర్యాలగూడకు ట్రాక్టర్ లో తీసుకొచ్చిన రైతు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మిర్యాలగూడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన దాసరి జానకి రాములు (50) బచ్చు శ్రీనుతో కలిసి ట్రాక్టర్ లో ధాన్యం తీసుకువచ్చారు.గుంటూరు రోడ్డులో ఉన్న కీర్తి రైస్ మిల్లుకు ధాన్యం తీసుకువచ్చి ట్రాక్టర్ సీరియల్ లో పెట్టారు. రాత్రి సమయం కావడం వల్ల భోజనం చేసి తిరిగి నడుచుకుంటూ ఎనిమిదిన్నర గంటల సమయంలో కీర్తి రైస్ మిల్లుకు వెళ్తున్నారు. ఆ సమయంలో ఆర్టీఓ కార్యాలయం సమీపంలోకి రాగానే హైదరాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ రవి అతివేగంగా నడిపి వెనుక నుంచి ఇద్దరిని ఢీ కొట్టాడు. దాంతో గాయాలైన వారిని 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. జానకిరాములుకు బలమైన గాయాలు కావడంతో పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. జానకి రాములు కుమారుడు నాగసైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజావాణిలో 6 ఫిర్యాదులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు ఆరు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.శ్రీనివాస్ శర్మ తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఆర్డబ్ల్యుఎస్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు వెంకటేశ్వరరావు, ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, మోతిలాల్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి.నవీన్, మునిసిపల్ జెఎ శంకర్ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సీపీఐ బలోపేతానికి చేయాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జెకె ఫంక్షన్ హాల్ లో సోమవారం పట్టణ, మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల పొత్తుల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మునుగోడు ప్రాంతానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు నెల్లికంటి సత్యంను ఎంపిక చేయడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉస్కెల సృజన, సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు , రాష్ట్ర నాయకులు కెవిఎల్ , అనంతుల మల్లేశ్వరి, యల్లవుల రాములు, ధూళిపాల ధనంజయ నాయుడు, ఉస్కెల నారాయణరెడ్డి ఎల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శీను, పోకల వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, దేవరం మల్లేశ్వరి, బత్తినని హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నవ తెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని రాయిని గూడెం జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ఆవరణను సోమవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేసి శుభ్రం చేశారు. హుజూర్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం- 1 స్పెషల్ క్యాంపు లో భాగంగా రెండవ రోజు ప్రభుత్వ పాఠశాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగార్జున మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో జిల్లా పరిషత్ రాయని గూడెం పాఠశాల హెడ్మాస్టర్ నాగమణి తో పాటు పలువురు పాల్గొన్నారు.

నూతన సాంకేతిక విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఆధునిక వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విధానాలపై రైతులను ప్రోత్సహించి శాస్త్రవేత్తలు అవగాహన కల్పించాలని కంప సాగరం కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రావు కోరారు. మండలంలోని గడ్డిపల్లి కెవికెలు సోమవారం జరిగిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతాంగం శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ సాగు చేసే విధానాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించాలని కోరారు. రైతాంగం పంట మార్పిడి విధానాన్ని చేపట్టాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కె వి కె సీనియర్ సైంటిస్ట్, హెడ్ ఇంచార్జ్ డి నరేష్, శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఏ కిరణ్, బి ఆదర్శ్, డాక్టర్ టి మాధురి, ఎన్ సుగంధి, యాదాద్రి భువనగిరి డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ బి అనిల్ కుమార్, నాబార్డ్ డిడిఎం ఎన్ సత్యనారాయణ, ఎస్ ఐ ఆర్ డి బోర్డు డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, హుజుర్నగర్ ఏడిఏ రవి, మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్, సూర్యాపేట జిల్లా ఉద్యాన అధికారి మహేష్, నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, వివేకానంద ఎన్జీవో ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎండి గౌస్మియా , తదితరులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

నవతెలంగాణ-వేములపల్లి

రైతు సంక్షేమమే పీఏసీఎస్ లక్ష్యమని చైర్మన్ జడ రాములు యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువుల అమ్మకాల ద్వారా సంఘానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది అన్నారు. దీని వల్ల రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో బోయినపల్లి రవీంద్రరావు, ఉపాధ్యక్షురాలు వల్లపుదాసు పద్మ మాలి శంకర్రెడ్డి, నారాయణ శ్రీలత, సాంబయ్య, బట్టు మాధవరెడ్డి, బాలునాయక్, మల్లికంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

గుజ్జల శంకర్ రెడ్డిని సన్మానించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

టీజీపీఎస్సీ ప్రకటించిన పరీక్ష ఫలితాలలో కట్టంగూరు మండలం పామనగుండ్ల గ్రామానికి చెందిన ఆత్మీయ మిత్రుడు గుజ్జల శంకర్ రెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా ఎంపికయ్యారు. సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శంకర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, కట్టంగూర్ మండల యూత్ కాంగ్రెస్అధ్యక్షుడు బండారు ఆనంద్, ఎల్లపు రెడ్డి యాదగిరిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, యూసుఫ్, సతీష్, మోహన్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

నవతెలంగాణ- చింతపల్లి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం,పునర్నిర్మాణం కోసం బీఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,కుర్మేడు గ్రామ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,కుర్మేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ అండేకార్ అశోక్,చింతపల్లి మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ నాయకులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,దండేటికార్ ప్రసాద్,యాసాని రాజవర్ధన్ రెడ్డి,నాదిరి శ్రీశైలం,బాదేపల్లి పులిరాజు గౌడ్,ఆకుతోట నర్సింహా,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి,పందుల సత్తయ్యకుంభం రామకృష్ణ,రవి,బొడ్డు శివ,సమీర్, సందీప్,ఇంద్రకంటి మహేష్,కుర్మేటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ అంజయ్యకు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ- నాగార్జునసాగర్

అంతర్జాతీయ టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో పుట్ట పిట్ట ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ మరియు టెస్టింగ్ సెంటర్ లో (సమీకృత సేవ మరియు పరీక్షా కేంద్రం) ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న మంగళగిరి అంజయ్య ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా టీబీ నివారణ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణకుమారి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ సేవ అవార్డును అందుకున్నారు. అంజయ్యకు ఈ అవార్డు వచ్చిన సందర్భంగా కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరికృష్ణ మరియు వైద్య బృందం అభినందించారు.



క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రతి ఒక్కరూ క్షయ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యోగస్వీ కోరారు. సోమవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రి నుండి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విశ్వనాథుల నరసింహ చారి, టీబీ సూపర్వైజర్ యాసారపు రామకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ భాగ్య లక్ష్మి , హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, ఆశాలు పాల్గొన్నారు.

50శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు

నవతెలంగాణ-నకిరేకల్

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ ఎమ్ ఎ ఎమ్ పథకం కింద 2024-25 సంవత్సరానికి గాను 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని నకిరేకల్ మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి గల మహిళా రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్.సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే), పాస్ పోర్టు సైజ్ ఫోటో తో ఈనెల 26 లోపు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు. పట్టాదారు పాసు బుక్ మహిళా రైతుల పేరు మీదనే ఉండాలని తెలిపారు.



భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం మాల్ గ్రామంలో భగత్ సింగ్ 94 వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ నాటి తరానికే కాదు నేటి యువతకు ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. భగత్ సింగ్‌చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వీరులు అన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్‌దేవ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలనే నేటి యువత కర్తవ్యమన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చింతపల్లి మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు గణేష్ కృష్ణయ్య శీను యాదయ్య తదితరులు పాల్గొన్నారు.